


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం, 03 మార్చి 2026

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 16


రాయలసీమ ద్రోహి జగన్

# వైసీపీవి రౌండ్ టేబుల్ డ్రామాలు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** కమిషన్ల పేరుతో దోచుకోవడానికే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జగన్ తెర తీశాడు. ఎన్జీటీ అడ్డుకోవడంతో ఆ కుట్ర విఫలమైంది. 2020 అక్టోబర్ లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపేయాలంటూ ఎన్జీటీ స్టే ఇస్తే, ఆ తరవాత మూడేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్ ఆ ప్రాజెక్టు గురించి ఎందుకు పట్టించుకోలేదు. ఇదే విషయమై ఆనాడే జగన్ ను వైసీపీ శ్రేణులు నిలదీసి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యి ఉండేది అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ముమ్మాటికీ జగనే కారణమని, రౌండ్ టేబుళ్ల సమావేశాలంటూ ఇప్పుడు వైసీపీ శ్రేణులు చేస్తున్నదంతా డ్రామాలేనని విమర్శించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండేలా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు డ్రామాలు ఆడుతున్నారన్నారు.

03



**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్**

- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ప్రధాన కారణం జగనే
- ఆనాడే ఇదే విషయమై వైసీపీ శ్రేణులు నిలదీయాల్సింది
- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చకు రమ్మంటున్నా జగన్ బ్యాచ్ రావడం లేదు..
- సభ నుంచి భయపడి పారిపోతున్నారు
- సీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు రేయింబవళ్ల కృషి - మంత్రి సవిత



రెవెన్యూ క్లినిక్ ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

భూ వివాదాల శాశ్వత పరిష్కారానికే

# రెవెన్యూ క్లినిక్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ డివిజన్ వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతుందన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ఆర్డీఓలు, తహసిల్దార్లు ఒకే చోట ఉండి ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు అర్జీదారుడు సమస్య విని రికార్డులు పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. మండల స్థాయి సమస్యలపై ప్రజలు

మిగతా 3లో



# "కొండంత" భక్తి భావం..!

**4తేదీ గిరి ప్రదర్శన ప్రారంభం**

**రూ.15 లక్షలతో గంగాధర్ మల్లిక ఉదారతతో ఆధ్యాత్మిక శోభకు 'కృషి'**

ఆధ్యాత్మిక శోభకు పుట్టినిల్లుగా మారిన బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఈ నెల నాలుగోతేదీన ఆధ్యాత్మిక శోభ సంతరించుకోబోతోంది.

04

# సింహ వాహనంపై శ్రీవారు




గోవింద నామస్మరణతో మార్మోగిన తిరువీధులు



**కదిరి, మేజర్ న్యూస్:** లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారు సోమవారం రాత్రి సింహ వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. అర్చకులు యాగశాలలో స్వామివారికి నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మంట పోత్సవంకు తీసుకొచ్చారు. ఆపై అభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకారం గావించి సింహ వాహనంపై ఆసీనులయ్యారు. క్రూరత్వా నికి ప్రతిరూపంలో ఉన్న సింహం.. స్వామి వారి బ్రహ్మోత్స వాలలో లక్ష్మీ నరసింహ స్వామికి వాహనంగా మారడం విశేషం. స్వామి వారి తిరువీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తుండగా అశేషంగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని పునీతులయ్యారు. స్వామి వారిని స్మరిస్తూ గోవిందా గోవిందా అంటూ భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, అధికారులు, స్వామి వారి పల్లకి లాగడం జరిగింది. ఈ ఉత్సవానికి మట్టం

మిగతా 4లో




# ఎవరిది ఈ పాపం..

## అనంత సమగ్ర శిక్షలో ఆకలి కేకలు...

**ఔట్సోర్సింగ్ సిబ్బందికి 6 నెలలుగా అందని వేతనాలు...**

**జిల్లా కలెక్టర్ స్పందించి, వేతన వెతలు తీర్చాలని వేడుకోలు..**

జీవనం సాగించేందుకు చిన్న కొలువైనా చాలనుకుంటున్న వారెందరో ఉన్నారు.

05

## నేడు గవి సిద్దేశ్వర స్వామి ఆలయం మూసివేత



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా నేడు (మంగళవారం) గవి మఠంలో గవి సిద్దేశ్వర స్వామికి ప్రాతఃకాల పూజలు ఆచరించి, అనంతరం ఆలయాన్ని మూసివేయనున్నట్లు గవి మఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ సోమవారం తెలిపారు. తిరిగి 4వ తేదీ బుధవారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ తరువాత సిద్దేశ్వరుని దర్శనాన్ని భక్తులకు కల్పించనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయాన్నే అర్చకులు విరుపాక్షయ్య గవి సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం, విశేష అర్చనలు, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై
# అవగాహన ర్యాలీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దేవగిరి గ్రామంలో ప్రజలకు వడదెబ్బ గురుంచి అవగాహనా కల్పించి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఎండలు ఎక్కువ అవుచున్న సందర్భంగా ప్రజలు పొలం పనులు గాని ఇతరత్ర పనులు త్వరగా చేసుకుని ఉదయం త్వరగా పనులు మొదలుపెట్టుకుని 10గంటల లోపు చేసుకోవాలని అలాగే ముఖ్యంగా 65 సంవత్సరాలు పైబడినవాళ్లు గర్భవతులు పాలిచ్చు తల్లులు చిన్నపిల్లలు ఎండలో తిరగకుండా నూలు దుస్తులు, రుమాలు టోపీలు గొడుగులు ధరించి బయటకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలని వడదెబ్బ నివారణకు ఎక్కువ నీళ్లు ఓ ఆర్ ఎస్ ద్రావణం కొబ్బరి నీళ్లు మజ్జిగ తీసుకొని రక్షణ పొందాలని మరీ ఎక్కువగా ఉంటే నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకొని వెళ్లాలని సూచించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ చిలకమ్మ, ఆరోగ్య కార్యకర్తలు రమాదేవి, గోవర్ధన్, ఆశ కార్యకర్తలు లక్ష్మి, హేమావతి, శ్రావణి పాల్గొన్నారు.

## జి రామ్ జి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి-ఎంపీడీవో ధనుంజయ



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీలలో జాబ్ కార్డుపొందిన కూలీలువికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణదుర్గం ఎంపీడీవో ధనుంజయ చెప్పారు. ఏపీ పుష్పావతితో కలిసి సోమవారం సంయుక్తంగాపత్రిక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన జిరాంజి పథకంతో ఎంత లబ్ది చేకూరుతుందన్నారు. ఆర్థిక సంవత్సరంలో ఒక కుటుంబానికి125 రోజులు పని దినాలు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా బిల్లులు చెల్లింపు కూడా సక్రమంగా ఉంటుందన్నారు. శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు, నిర్ణీత సమయంలో చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం, గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికల్లో అన్ని పథకాల అనుసంధానం, సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్లాస్టిక్‌ను వినియోగిస్తే చర్యలు తప్పవు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ ను వినియోగిస్తే చర్యలు తప్పవని ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే నష్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. గుంతకల్ పట్టణంలోనే రైల్వే స్టేషన్ రోడ్డు, వివిధ ఏరియాలలో ఉన్నటువంటి దుకాణాలు, హోటల్స్ లను సోమవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్లాస్టిక్ ను వాడుతున్నటువంటి దుకాణాలు హోటల్స్ కు జరిమానా విధించారు. అదేవిధంగా దుకాణాల్లో స్టాకు గా ఉన్నటువంటి ప్లాస్టిక్ ను సీజ్ చేశారు. ఇంకొకసారి ప్లాస్టిక్ ను వినియోగిస్తే దుకాణాలను హోటల్స్ ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులందరికి
# పంట రుణాలు ఇవ్వాలి
### ఏపీ కౌలు రైతు సంఘం డిమాండ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : కౌలు రైతు గుర్తింపు కార్డులు ఉన్న ప్రతి రైతుకు బ్యాంకులు పంట రుణాలు మంజూరు చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి యం బాల రంగయ్య, ఉపాధ్యక్షులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద కౌలు రైతులతో కలిసి వారు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజా వేదికలో సంబంధిత వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. దేవాలయం భూములు సాగు చేసే రైతులకు దేవదాయ శాఖ గుర్తింపు కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎటువంటి షరతులు లేకుండా రిజర్వ్ బ్యాంక్ నిబంధనల మేరకు ప్రతి కౌలు రైతుకు రూ.2లక్షల వరకు పంట రుణాలు ఇచ్చి ఆదుకోవాల్సి ఉందన్నారు. అయితే స్థానిక స్టేట్ బ్యాంక్ యాజమాన్యం కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ



రుణాలు మంజూరు చేయడం లేదని వాపోయారు. రెవెన్యూ రికార్డులు, ఆన్లైన్లో కౌలు రైతుల పేరున భూములు ఉంటేనే పంట రుణాలు ఇస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించి కౌలు రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ కింద రూ.20వేలు కౌలు రైతుల ఖాతాలకు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుంకన్న, తిమ్మప్ప, శంకరప్ప, ఎర్రి స్వామి, ప్రభాకర్, ధనుంజయ, ఎర్రమ్మ, తిప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌కు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని జాజర కల్ గ్రామ పంచాయతీ పరిదిలో గల హిర్దేహాల్ గ్రామ సమీపంలో ధనలక్ష్మి ఐరన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నెలకొల్పుతు న్నారు.. సదరు ఫ్యాక్టరీ నెలకొల్పడం వల్ల భూగర్భజలాలు అడుగంటి పోయి బోర్లలో నీళ్ళు రాక రైతులు ఇబ్బందులు పడడమే కాకుండా వారు ఎంతో కష్ట పడి పండించిన పంటల పై సదరు ఫ్యాక్టరీ నుండి వెలువడే దుమ్ము ధూళివలన గిట్టు బాటు ధరలు రాక నానా ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఇప్పటికే మా గ్రామ పంచాయతీ పరదిలో గల హిర్దేహాల్ గ్రామ సమీపంలో దాదాపు ఆరు ఫ్యాక్టరీ లు ఉన్నాయి. సదరు ఫ్యాక్టరీ నుండి వెలువడే దుమ్ము ధూళివలన గ్రామంలోని వృద్దులు, పిల్లలు, రోగులు బారిన పడి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం సదరు ఫ్యాక్టరీ వారు గ్రామంలో ఎటువంటి వైద్య చికిత్స శిభిరాలు కూడా పెట్టకుండా తమ పనులు తమరు చేసుకొంటున్నారు. ఎవరైనా అధికారి సదరు ఫ్యాక్టరీ లను చూడడానికి వస్తున్నారు అని తెలిసిన వెంటనే పరిశుభ్రతలు పాటిస్తారు. మేము వెళ్ళి సమస్య గురించి అడగడానికి వెళితే స్పందించరు. కావున తమరు మా గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ఫ్యాక్టరీ లకు అనుమతి ఇవ్వరాదని మా గ్రామ ప్రజలందరి తరుపున మిమ్మల్ని కోరుతున్నామని జాజర కల్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నట్లు ఆయన తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే ఉన్నం ఆరోగ్యం క్షేమంగా ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే

### ఉన్నం హనుమంతరాయ చౌదరిని పరామర్శించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆరోగ్యంతో క్షేమంగా కోలుకొని రావాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ కీ, మాకు పెద్దదిక్కు అయిన మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి అనారోగ్యంతో అనంతపురం సవేరా హాస్పిటల్లో ఐసీయూలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని పరామర్శించామన్నారు. సవేరా ఆసుపత్రి డాక్టర్లకు మాజీ ఎమ్మెల్యేకు సకాలంలో మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యవంతుడిగా పంపించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి, మా అందరికీ పెద్దన్నగా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే ఉన్నశ్రీ హనుమంతరాయ చౌదరి తొందరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తనయుడు ఉన్నశ్రీ మారుతి చౌదరి, మోరేపల్లి మల్లికార్జున, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వి కళాశాలలో జాతీయ స్థాయి వర్క్‌షాప్ ప్రారంభం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్వి డిగ్రీ, పీజీ కళాశాలలో "అడ్వాన్స్డ్ ఎక్సెల్ ఫర్ బిజినెస్ డెసిషన్ మేకింగ్ అండ్ ఫైనాన్షియల్ మోడలింగ్" అనే అం శంపై ఐదు రోజుల జాతీయ స్థాయి వర్క్ షాప్ ను కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. వి.వి.ప్రసాద్ ప్రసంగిస్తూ విద్యార్థులకు ప్రస్తుత కార్పొరేట్ రంగంలో అవసరమైన విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం గా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని,మారుతున్న సాంకేతికతకు అనుగు ణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరు చుకోవా లని సభా ముఖంగా తెలియచేశారు.వర్క్‌షాప్ శిక్షకులు డా.పి.శ్రవణ్ కుమార్ శర్మ, ఫ్యాకల్టీ టీ.పి.ఓ., జేఎన్టీయూ, అనంతపురం, విద్యార్థులను ఉద్దేశించి నేటి పోటీ ప్రపంచంలోస్కిల్ సెట్‌ను మెరుగుపరుచుకోవడం ద్వారానే గ్లోబల్ మార్కెట్‌లో విద్యార్థులు రాణించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్, విభాగాధిపతి టి.నాగలక్ష్మి, వర్క్ షాప్ కోఆర్డినేటర్ ఎస్.ఎండి. గయాజుద్దీన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన సీఐ కౌలుట్లయ్య



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని సీఐ కౌలుట్లయ్య తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కవితతో మాట్లాడుతూ పరీక్ష సెంటర్ వద్ద ఎటువంటి ఇబ్బంది ఉన్న తమకు వెంటనే తెలియజేయాలని వివరించారు. పరీక్ష ప్రారంభం నుంచి ముగిసే వరకు కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ కుమార్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పప్పు శనగ, కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డు చైర్మన్



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణం లోని మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పప్పు శనగ మరియు కందుల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మార్కెట్ యార్డు చైర్మన్ భూమా నాగ రాగిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగరాగిణి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన క్వాంటిటీ ను ఈ పంట ఆధారంగా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. అంతే కాకుండా కందులను ఎకరాకు 4 క్వింటాళ్లు మరియు పప్పు శనగ ఎకరాకు 10 క్వింటాళ్లు వరకు రైతు నుండి స్వీకరించడం జరుగుతుంది అన్నారు. కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాడపత్రి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు, పి. ఎ. సి.యస్ ఎర్రగుంటపల్లి చైర్మన్ జయరాం రెడ్డి ,సీఈఓ రామనారాయణరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# నాగులగుడ్డంలో రైతు సూర్యనారాయణకు అన్యాయం!!

**అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్‌కి వెళ్తే రైతుపైనే రివర్స్ కేసు,, నాలుగు సెక్షన్లు నమోదు!!**

**జిల్లా ఎస్పీని ఆశ్రయించిన రైతు సూర్యనారాయణ జిల్లా ఎస్పీ జగదీశ్,సీరియస్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : పార్టీ జెండా వివాదంతో రైతుపై ఎఫ్ఐఆర్, ఎస్పీ జోక్యంతో పరిష్కారానికి దారి!!

అనంతపురం జిల్లా సింగనమల్ల నియోజకవర్గం నాగులగుడ్డము లో నివసిస్తున్న సూర్యనారాయణకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు, మూడు ఫ్లాట్ నంబర్లు ఉన్నట్లు సమాచారం. ఎన్నో సంవత్సరాలుగా ఆయా ఫ్లాట్లను తన అధీనంలో ఉంచుకుని, తనకు ఉన్న స్థల పరిమితి మేరకు సరిహద్దులు ఏర్పాటుచేసుకుని నివసిస్తున్నాడు. అయితే గత కొన్ని నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఆయన స్థలం ముందుభాగంలో ఒక రాజకీయ పార్టీ జెండాను అడ్డంగా ఏర్పాటు చేయడంతో వివాదం చెలరేగింది. ఈ విషయంపై సూర్యనారాయణ ఆ జెండా ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించగా, స్థానిక నాయకులు, కొందరు అధికారుల పెత్తనం కారణంగా తనపైనే కేసు నమోదు చేసినట్లు ఆయన ఆరోపించారు. నాలుగు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తనకు తీవ్ర మనస్తాపం కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం



చేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా న్యాయం జరగలేదని చెబుతున్న సూర్యనారాయణ చివరికి జిల్లా ఎస్పీని కలిసి తన గోడును వివరించారు. దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్ వెంటనే సంబంధిత సింగనమల్ల సీఐకి ఫోన్ చేసి విషయం పై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది."స్థలం రెవెన్యూ వివాదంలో ఉంటే ముందుగా అసలు ఆ స్థలం ఎవరిదో తేల్చాలి. అంతేకానీ నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సరికాదు" అంటూ ఎస్పీ గారు సూచించినట్లు సమాచారం. సమస్యను నిష్పక్షపాతంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలంటూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సూర్యనారాయణ మాత్రం స్థానిక అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై తన స్థలానికి అడ్డుగా పార్టీ జెండాలు ఏర్పాటు చేసి తనపై అన్యాయంగా కేసులు పెట్టారని ఆరోపిస్తున్నారు. తనకు న్యాయం జరగాలని జిల్లా అధికారులను మరోసారి వేడుకున్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ స్పందనతో ఈ వివాదానికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందనే ఆశ వ్యక్తమవుతోంది. నాగులగుడ్డ తాండాలో ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది.

# వైసీపీవి రౌండ్ టేబుల్ డ్రామాలు

**మొదటి పేజీ తరువాయి**

వారి రౌండ్ టేబుళ్ల సమావేశాల డ్రామాలు ప్రజలు గుర్తించారని, వైసీపీ కుట్రలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని అన్నారు. కమిషన్ల కక్కుర్తి కోసం ఎటువంటి అనుమతులు లేకున్నా, రాయలసీమ ఎత్తిపోతల పథకానికి తన హయాంలో జగన్ ప్రారంభానికి సిద్ధమయ్యారన్నారు. తెలంగాణాలో అధికారంలో ఉన్న ఆనాటి బీఆర్ఎస్ నాయకులు ఎన్జీటీకి వెళ్లడంతో, ఎత్తిపోతల పథకానికి కోర్టు అడ్డు చెబుతూ, ప్రాజెక్టు పనులు నిలిపేయాలని 2020న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎక్కడవక్కడ నిలిచిపోయాయన్నారు. కోర్టు ఉత్తర్వుల తరవాత జగన్ రాష్ట్రంలో మరో మూడేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కనీసం ఆయన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదని మంత్రి సవిత విమర్శించారు.

**ఆనాడే జగన్ ను నిలదీసి ఉండాల్సింది :** జగన్ అవినీతి, అసమర్థ నిర్ణయాల వల్ల రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోయిందన్న విషయం అందరికీ తెలిసిందేనని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇదే విషయమై ఆనాడే జగన్ ను రాయలసీమ ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు నిలదీయాల్సి ఉండాల్సిందన్నారు. జగన్ తీరుతో రాయలసీమ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆనాడు పట్టించుకోవడం మానేసి, ఇప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలంటూ డ్రామాలు ఆడుతున్నారన్నారు. వైసీపీ నాయకుల చేష్టలను ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ రాయలసీమ ద్రోహి అని మంత్రి సవిత తీవ్రంగా మండిపడ్డారు. ప్రస్తుతం రాయలసీమకు తాగు, సాగునీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. వైసీపీ నాయకుల పొలాలకు నీరు వస్తుందంటే అది కూడా సీఎం చంద్రబాబు చలవేనని మంత్రి సవిత స్పష్టం చేశారు.

**సీఎం చంద్రబాబుతోనే రాయలసీమ అభివృద్ధి :** రాయలసీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా 2014-19 మధ్య రాయలసీమ తాగు, సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,441 కోట్లు వెచ్చించారని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ అయిదేళ్లలో కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేశాడన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, రాయలసీమ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రూ.3,870 కోట్లతో హంద్రీ-నీవా కాలువను అభివృద్ధి కుప్పం వరకూ సాగు నీరందించామన్నారు. రాయలసీమను హార్టీకల్చర్, పారిశ్రామిక, పర్యాటక హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేశంలోకి వచ్చే విదేశీ పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఏపీకే తరలొస్తున్నాయన్నారు. ఇందుకు కారణం సీఎం చంద్రబాబునేనని మంత్రి సవిత కొనియాడారు.

**చర్చకు భయపడి పారిపోతున్న వైసీపీ :** ప్రజా సమస్యలపై చర్చకు రావాలని సవాల్ విసురుతున్నా జగన్ గాని, ఆయన పార్టీ నేతలు పట్టించుకోవడం లేదని మంత్రి సవిత మండిపడ్డారు. వైసీపీ అయిదేళ్ల కాలంలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల కాలంలో చేపట్టామని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అసెంబ్లీకి రావాలని, పద్ధతిగా మీకు రావాల్సిన సమయం కేటాయిస్తామని చెప్పినా వైసీపీ నేతలు శాసనసభకు రావటంలేదన్నారు. శాసనమండలికి వస్తున్నా సభ జరగనీయకుండా, క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పినా, భయపడి సభ నుంచి పారిపోతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలపై మంత్రి మండిపడ్డారు. 2026-27 నూతన బడ్జెట్ లో బీసీలకు అధిక ప్రాధాన్యం కలిగించేలా కేటాయింపులు చేశారన్నారు. తమది బీసీల పక్షపాతి ప్రభుత్వమని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## సీఐను సన్మానించిన బిజెపి మండల అధ్యక్షుడు



పుట్లూరు,మేజర్ న్యూస్ : శింగనమల సీఐ కౌలుట్లయ్య ని గార్లదిన్నె బిజెపి మండల అధ్యక్షులు చాణక్య, చిరంజీవిలు ఘనంగా సన్మానించడం జరిగింది. శింగనమల సర్కిల్ కార్యాలయంలో సీఐ కౌలుట్లయ్యకు వారు శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భం గా చాణక్య మాట్లాడుతూ శింగనమల, గార్లదిన్నె, నార్పల మండలాలలో శాంతి,భద్రతల పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్న సీఐ కౌలుట్లయ్యని అభినందించడం సంతోషకరమని వారు తెలియజేశారు.

## భూ వివాదాల శాశ్వత పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్..

**మొదటి పేజీ తరువాయి**

కలెక్టర్ కార్యాలయానికి వస్తే పరిష్కారం అవుతాయి అన్న అపోహను వదిలి సమస్యలను స్థానికంగా ఉన్న ఆర్డీవో, తాసిల్దార్ ల వద్దకు తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వీఆర్వో విజయసారథి, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్ తో పాటు పలువురు తాసిల్దార్లు పాల్గొన్నారు.

## " పదవి విరమణ చేసిన రైల్వే సిబ్బందికి బకాయిలు చెల్లింపు.."



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఫిబ్రవరి నెలలో పదవి విరమణ చేసిన సిబ్బందికి డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా బకాయిలను, అందుకు సంబంధించిన పత్రాలను అందజేశారు. స్థానిక డి ఆర్ ఎం కార్యాలయంలో సోమవారం బకాయిల చెల్లింపు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఫిబ్రవరి నెలలో సాధారణ పదవి విరమణ చేసిన 10 మందితోపాటు, అసాధారణ (ఓ ఎన్ ఆర్) కేటగిరీలో పదవి విరమణ చేసిన మరో ఐదుగురు మంది సిబ్బందితో కలిపి మొత్తం 15 మంది రైల్వే సిబ్బంది, బాధిత కుటుంబాలకు రైల్వే యాజమాన్యం రూ. 5,25,55,705 రూపాయల బకాయిల మొత్తాన్ని పదవి విరమణ చేసిన వారికి, ఇతర కారణాలతో రైల్వే సర్వీసు నుండి నిష్క్రమించిన వారి కుటుంబాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ డి ఎఫ్ ఎం వై.సందీప్, డి పి ఓ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్, పర్సనల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన సిబ్బంది,పదవి విరమణ చేసిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దంత వైద్యశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న హిమబిందు దంపతులు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లులో జరిగిన వివిధ కార్యక్రమాలలో డాక్టర్ పత్తి హిమబిందు, డాక్టర్ జి.ఎన్ వెంకటేశు దంపతులు పాల్గొన్నారు. పట్టణ వాస్తవ్యులు కూచి నిర్మల అశ్వత్ నారాయణ, వసంత లక్ష్మి డాక్టర్ హరికృష్ణ ఆహ్వానం మేరకు వారి నూతన దంత వైద్యశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అదేవిధంగా గుంతకల్ వాస్తవ్యులు 14వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎల్లప్ప ఆహ్వానం మేరకు వారి ఇంటిలో జరిగిన సీమంతపు వేడుకల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా గుంతకల్ కలవరి టెంపుల్ వారి అభ్యర్థన మేరకు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని సేవలు అందించారు. అదేవిధంగా గుంతకల్ వాస్తవ్యులు జూటూరు హనుమంత రాయుడు ఆహ్వానం మేరకు వారి బట్టల దుకాణం పునర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హిమబిందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధ రామపురం వీధుల్లో కంపు కొడుతున్న దుర్వాసన



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం సిద్ధ రామపురం గ్రామంలో ఏ వీధిలో చూసిన మురికి నీరు నిలువ ఉండి దుర్వాసన కంపు కొడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దేవమ్మ గుడి ప్రాంతంలో రహదారి, పలు వీధులు వద్ద మురికి నీరు నిలువ ఉండి దోమలకు నిలయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి నీరు నిల్వ ఉండడంతో ప్రతి ఒక్కరూ ఇదేమి గ్రామం ఇంత వాసన ఎక్కడపడితే అక్కడ మురికి నీరు ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. వీధుల్లో నివాసం ఉంటున్న ప్రజలు బట్టలు పిండే నీళ్లు, స్నానం చేసే నీళ్లు లెట్రిన్ నీళ్లు వీధుల్లోకి వదులుతుండడంతో వాసన కంపు కొడుతున్నది. రాత్రిపూట వృద్ధులు వికలాం గులు బయటకు రావాలన్న ఇబ్బందులు గురవుతున్నారు. సిద్దరాంపురం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మురుగునీరు తొలగించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. ఇంటి గుత్తు వసూలు చేయడంలో ఉన్న మోజు పరిశుభ్రతంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పారిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## అనంతపురం 16వ, 18వ సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీ..

**నిర్లక్ష్య సిబ్బంది పై డిప్యూటీ కమిషనర్ ఆగ్రహం**






అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని 16వ మరియు 18వ సచివాలయాలను డిప్యూటీ కమిషనర్ ఎం. అంజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నీటి పన్ను, ఇంటి పన్ను వసూళ్ల కోసం ఫీల్డ్‌లో ఉండాల్సిన సిబ్బంది సచివాలయంలోనే నిర్లక్ష్యంగా ఉండటం గమనించి ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయ వసూళ్లలో జాప్యం జరుగుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేసిన డిప్యూటీ కమిషనర్, విధులను నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. ఇకముందు సమయపాలన పాటిస్తూ ఫీల్డ్ డ్యూటీలను కచ్చితంగా నిర్వర్తించాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో వేగం పెంచి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, పనితీరు మెరుగుపరచని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి చేయూత.. షాహిల్ బాష ఉదారత



శెట్టూరు, మేజర్ న్యూస్ : తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల రుణం తీర్చుకోవాలనే తపనతో ఓ పూర్వ విద్యార్థి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. మాకొడికి ఉన్నత పాఠశాలకు చెందిన 2016-17 బ్యాచ్ విద్యార్థి ఎస్ షాహిల్ భాష తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పాఠశాల అభివృద్ధి పనుల కోసం షాహిల్ భాష 10,000 రూపాయల నగదును విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తాము చదువుకున్న బడిపై మమకారంతో, పాఠశాల ప్రగతి కోసం విరాళం అందించిన షాహిల్ భాషను ప్రత్యేకంగా అభినందించారు. ఇతర పూర్వ విద్యార్థులకు ఇతడు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# ప్రశాంతంగా ఓపెన్ స్కూల్ పరీక్షలు..

**రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిఈఓ ప్రసాద్ బాబు**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం మార్చి-2026 పరీక్షలకు సంబంధించి సోమవారం అనంతపురం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు నిర్వహణ పకడ్బందీగా జరిగింది. ఇంగ్లీష్ పరీక్షకి జిల్లాలో 9 సెంటర్లలో.. 2113 మంది అభ్యర్థుల కు గాను 1850 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 263 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లాలో 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సెంట ర్లను పరిశీలించారు. అనంతపురము నందు జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద్ బాబు రెండు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎం. ప్రసాద్ బాబు తెలిపారు.

# బొమ్మనహాల్ మండలంలో అంగన్వాడి కేంద్రాలు మూత..




బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బొమ్మనహాళ్ మండలం వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాలు సోమవారం మూతపడ్డాయి. దీంతో 0-5 పిల్లలకు పౌష్టికాహారానికి దూరమయ్యారు. సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమానికి అంగనవాడి ఆయాలు, కార్యకర్త లు విజయవాడకు బయలుదేరి వెళ్లడంతో అన్ని కేంద్రాలు మూతపడ్డాయి. పిల్లలకు గుడ్డు పౌష్టికాహారం అందలేకపోవడంతో పలు విమర్శలు గురవుతు న్నారు. సమ్మె సమయంలో కనీసం ఆయాలు కూడా కేంద్రం నడపకుండా మూత వేయడంతో పలు రూపంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమ్మె కాలంలో ఒక్కరైనా విధులకు హాజరై కేంద్రాన్ని నడిపేటట్లు చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరు సంతోషంగా రంగులు చల్లుకొని పండుగ ఘనంగా నిర్వహించాలని, మన పూర్వీకుల వసంత కాలంలో జరుపుకునే హోలీ పండుగను నియోజకవర్గ ప్రజలు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రొళ్ల ప్రధాన రహదారిపై కారు బోల్తా..

## - ప్రయాణికులకు గాయాలు.



రొళ్ల మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా రొళ్ల మండల పరిధిలోని కొడగారిగుట్ట,వద్దగల ప్రధాన రహదారిపై సోమవారం కర్ణాటక రాష్ట్రమైన ఉడిపి నుండి తెలంగాణ రాష్ట్రమైన హైదరాబాద్ కు,వెళుతున్న కారు ప్రమాదానికి గురైంది.ప్రమాధానికి గల కారణం అక్కడి స్థానికుల వివరాల మేరకు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైందని కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని చికిత్స కోసం రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలియజేశారు.

# 'కొండంత' భక్తి భావం..!

**4తేదీ గిరి ప్రదర్శన ప్రారంభం.. రూ.15 లక్షలతో గంగాధర్ మల్లిక ఉదారతతో ఆధ్యాత్మిక శోభకు "కృషి"**

**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక శోభకు పుట్టినిల్లుగా మారిన బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఈ నెల నాలుగోతేదీన ఆధ్యాత్మిక శోభ సంతరించుకోబోతోంది. వివరాలకు వెళితే కోర్కెలు తీర్చే కొంగుబంగారం కొండమీద రాయుడు (దేవరకొండ )పై ఆధ్యాత్మిక శోభ రోజుకి రెట్టింపు అవుతుందని చెప్పవచ్చు. అందులో భాగంగానే దేవరకొండ చుట్టూ దాదాపు 3.7 కిలోమీటర్లు. 40 అడుగుల వెడల్పుతో గిరి ప్రదర్శన, అదేవిధంగా కొండపైకి వెళ్లే మార్గం గుండా విద్యుత్ ఫోల్లు, దాదాపు 15 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసి , దేవుడు పై ఉన్న భక్తి భావాన్ని చాటుకున్నారు అనంతపురం నివాసి, రియల్టర్, గంగాధర్,మల్లిక దంపతులు. గిరి ప్రదర్శనలకు మాఘ పౌర్ణమి కి ఏర్పాటు చేయడంలో దాదాపు 25 రోజులు పగలు రాత్రి తేడా లేకుండా పెద్ద యంత్రాలతో శ్రమించి భక్తులకు అందుబాటులోకి తెచ్చారు.

### పౌర్ణమి ఘట్టం

ప్రతి పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణలు నిర్వహించే సంప్రదాయం.. గిరి ప్రదర్శనలకు ప్రధానంగా వినిపించే పేరు అరుణాచలం . కొండ చుట్టూ నడవడం ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయని భక్తులు చెబుతారు. భక్తి మార్గంలో నడిచే ప్రతి అడుగు జీవితం పట్ల కొత్త దృక్పథాన్ని ఇస్తుంది.

**గిరి ప్రదక్షిణ అనేది కేవలం ఒక ఆచారం కాదు... అది మనసును శుద్ధి చేసే ఆధ్యాత్మిక యాత్ర. కొండమీద రాయుడు పాదాల వద్ద ప్రారంభమయ్యే ఈ ప్రదక్షిణ, భక్తుని అంతరంగాన్ని వెలిగించే దీపంలా మారుతుంది.**





ప్రతి పౌర్ణమికి అంగరంగ వైభవంగా..గిరి ప్రదర్శనలు చేసే విధంగా ఆలయ అధికారులు గ్రామ పెద్దలు ఇప్పటికే సన్నద్ధమయ్యారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. దాతల సహకారంతో మరింత ఆలయ అభివృద్ధి నిర్మాణ పనుల కు దాతలు సహకరించాలని కోరుతున్నారు.



### కొండమీద రాయుని రుణం తీర్చుకోలేనిది

**రియల్టర్ గంగాధర్, మల్లికా దంపతులు**

నేను తిరుమల తిరుపతి వెంకటేశ్వ ర స్వామి భక్తున్ని... దేవరకొండ లో వెలసిన కొండమీద రాయుని కూడా ఆధ్యాత్మిక శోభగా చూడాలన్నదే నా ఆశయం. ఆ గ్రామ పెద్దల సహకారంతో గిరి ప్రదర్శనకు, విద్యుత్ లైన్ నా వంత విరాళంగా అభివృద్ధి పరచాలను కున్న... ఆ దేవ...దేవుడికి ఎంత చేసినా తక్కువే అని చెప్పుకొచ్చారు.

### ఉత్సవమూర్తులతో ఊరేగింపు ప్రారంభం



ప్రతి పౌర్ణమికి ఉత్సవమూర్తులను మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి ఆ సమయంలో భక్తులు కూడా గిరి ప్రదర్శనలు చేస్తారు. ఉత్సవ మూర్తుల వెనకాల భజన వాయిద్యాలతో కొండమీద రాయుడు స్వామి నామం మారుమ్రోగేలా... గోవింద నామ స్మరణ కలుస్తూ... గిరి ప్రదర్శన ముందుకు సాగుతుంది. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

# భక్తులను ఆకట్టుకున్న మహిళల కోలాటం

**నరసింహావతారంలో భక్తుల వేషధారణ**





కదిరి, మేజర్ న్యూస్: ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు కదిరి పట్టణంలో అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ప్రతిరోజు స్వామి వారి ఒక్క వాహనంపై తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. స్వామివారిని భక్తులు దర్శించు కొని.. గోవింద నామస్మరణలు చేస్తున్నారు.సోమవారం రాత్రి మహిళలు కోలాటం భక్తులను ఆకట్టుకుంది. స్వామివారి సింహ వాహనంపై దర్శనం ఇవ్వగా.. స్వామి వారి పల్లకి ముందు కోలాటం చేస్తూ భక్తులను మైమరిపించారు. నరసింహావతారం, ఇతర దేవతామూర్తుల అలంకరణ భావించి స్వామివారి ఆహారం ముందు నాటక ప్రదర్శన చేశారు.

# సింహ వాహనంపై శ్రీవారు

*(మొదటి పేజీ తరువాయి)*

నరసింహయ్య, భాగ్యమ్మ, సన్స్, కృష్ణమోహన్ సన్స్ , నిరంజన్, బెంగళూరుకు చెందిన మాడిశెట్టి వీరయ్య, నిర్మలమ్మ, మాడిశెట్టి నరసయ్య, విజ ఉభయ దారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో డి.ఎస్.పి శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

# ఫైర్ క్రాకర్ గోదాం, షాపులను తనిఖీ చేసిన అధికారులు



తాడిపత్రి, మేజర్ న్యూస్ : తాడిపత్రి రూరల్ పరిధిలో ఉన్న ఫైర్ క్రాకర్స్ గోదాం, షాపులను రూరల్ పోలీసులు రెవెన్యూ అధికారులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబు తన సిబ్బందితో కలిసి షాపులు, గోదాముల ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫైర్ ఫైటర్స్, అనుమతులు, లాంటి వాటిని తనిఖీ చేశారు.

# ఎవరిదీ ఈ పాపం..? అనంత సమగ్ర శిక్షలో ఆకలి కేకలు...






**జిల్లా కలెక్టర్ స్పందించి, వేతన వెతలు తీర్చాలని వేడుకలు..**

ఆరు నెలలుగా ఆకలి దప్పులతో అలమటిస్తున్న తమకు జిల్లా కలెక్టర్ అండగా నిలవాలని 73 కుటుంబాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి. జిల్లా కలెక్టర్ అయినా స్పందించి తమ వేతన వేతలు తీరుస్తారని వారు వేడుకుంటున్నారు. ఎవరిదీ ఈ పాపం.. అనంత సమగ్ర శిక్షలో ఔట్సోర్సింగ్ ద్వారా విధుల్లోకి చేరిన 73 మందికి వేతనాలు రాకుండా ఉండేందుకు కారణం ఎవరు. ఎవరి తప్పిదం వల్ల ఈ విధంగా జరిగింది. ఇది స్థానిక అధికారి నిర్లక్ష్యమా లేక రాష్ట్ర ప్రభుత్వ విధానాల్లో చోటుచేసుకున్న లోపమా..? అసలు ఏం జరిగిందో.. మరో కథనంలో తెలుసుకుందాం.

**ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఆరు నెలలుగా అందని వేతనాలు...**
**జిల్లా కలెక్టర్ స్పందించి, వేతన వెతలు తీర్చాలని వేడుకలు..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** బ్రతుకు జీవనం సాగించేందుకు చిన్న కొలువైన చాలు అనుకుంటున్న వారెందరో ఉన్నారు. ఆ విధంగా అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష పరిధిలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఔట్సోర్సింగ్ ద్వారా వంట మనుషులు, సహాయం వంట మనుషులు, చౌకీదారులు, వాచ్ మెన్లు, స్వీపర్లు, వార్డెన్ లు 2025 ఆగస్టు, సెప్టెంబర్ నెలలో విధుల్లో చేరారు. ఈ విధంగా అనంతపురం జిల్లాలో 62 మంది, శ్రీ సత్యసాయి జిల్లాలో 11 మంది గత ఆరు మాసాలుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రతినెల 15000 చప్పున జీతాలు ఇవ్వాలి. అయితే ఉన్నతాధికారుల నిర్వాకం కారణంగా దాదాపు 73 కుటుంబాలు ఆకలి కేకలతో అలమటిస్తున్నాయి. జీతాలు రాక ఉద్యోగులు అప్పులు తెచ్చుకుని కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. అదిగో అప్పుడు జీతం వస్తుంది. ఇప్పుడు ఖాతాలో జమ అవుతుంది అంటూ అప్పులు ఇచ్చిన వారికి చెప్పిన మాట చెప్పకుండా కాలం గడుపుతున్నారు. చేసిన అప్పులకు వడ్డీలు అధికమయ్యాయి. వీరి కథ వేరే లాగా ఉందే అన్నట్టుగా అప్పులు ఇచ్చే వాళ్ళు కూడా వీరి చేతిలో నయా పైసా పెట్టేందుకు ఒకటికి పది సార్లు ఆలోచించే పరిస్థితి వచ్చింది.

## హిందూపురం హెడ్ పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**హిందూపురం మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ సోమవారం హిందూపురం లోని ప్రధాన తంతి తపాలా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయం లోని పలు విభాగాలను ఆయన నిశితంగా పరిశీలించారు.పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు అందుతున్న పొదుపు పథకాలు, ఆధార్ నమోదు కేంద్రం, రిజిస్టర్డ్ పోస్ట్ సేవలను కలెక్టర్ తనిఖీ చేశారు.కార్యాలయ రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు., ముఖ్యంగా సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద వచ్చుచున్నటువంటి పార్సిల్ సకాలంలో డెలివరీ చేయాలని దాని యొక్క డేటాను భద్రపరచాలని ఆ డేటా మాకు అందజేయాలని తెలియజేశారు. తరువాత కార్యాలయ ప్రాంగణాలో మొక్క ను నాటి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, పోస్టల్ సూపర్డెంట్ రెడ్డి భాష ,ఇన్స్పెక్టర్ విమల్ కుమార్, హెడ్ పోస్ట్మాస్టర్ మార్కండేయ,పోస్టల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరిస్తే ప్రాణం పదిలం

**– డీఎస్పీ విజయ్ కుమార్**

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ప్రతి వాహనదారు హెల్మెట్ ధరించి తన ప్రాణాలను కాపాడుకోవచ్చని పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు మండల జనసేన నాయకులు కొండ బోయిన సతీష్ కుమార్ తన వంతు సహాయంగా హెల్మెట్లను డి ఎస్ పి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి తో పాటు నల్లమడ సిఐ శ్రీనివాస్ యాదవ్, జనసేన జిల్లా నాయకులు పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. డీఎస్పీ తో పాటు నాయకులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు నియమాలు పాటిస్తూ తన క్షేమాన్ని తను సంరక్షించుకున్నట్లు అవుతుందన్నారు. ప్రభుత్వ రోడ్డు నియమ నిబంధనలను వాహనదారులు తప్పక పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకే హెల్మెట్లు ఉపయోగించాలని డీఎస్పీ సూచించారు. అనంతరం పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జున్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఓడించి యువ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించాలంటే ధ్యానంతోనే సాధ్యం

**– సిబిఐ మాజీ జేడి వీవీ లక్ష్మీనారాయణ**
**– 4 న అనంతలో ఈషా ఫౌండేషన్ ఇన్నర్ ఇంజనీరింగ్ క్లాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి**



**అనంతపురం మేజర్ న్యూస్ :** ఒత్తిడిని జయించాలంటే.. ధ్యానంతోనే సాధ్యమని సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన మార్చి 4న అనంతపురంలో జరగనున్న ఇన్నర్ ఇంజనీరింగ్ పోస్టర్ ను ఆకుల రాఘవేంద్ర తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒత్తిడిని జయించాలంటే ధ్యానం తోనే సాధ్యమని, ధ్యానం యోగాను ఈ షా ఫౌండేషన్ వారి నిర్వహిస్తున్న ఇన్నర్ ఇంజనీరింగ్ ను సద్విని చేసుకోవాలని కోరారు. ఇషా వాలంటీరు రవితేజ మాట్లాడుతూ ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థ ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంతపురం లో డ్రిమిట్ దూ ఇట్, గుత్తి రోడ్డు లో ఉదయం 6.00 గంటల నుంచి 7.00 వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 7. గంటల వరకు ఇన్నర్ ఇంజనీరింగ్ అనే పరిచయం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈశా వాలంటీర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నర్ ఇంజనీరింగ్ అనేది సద్గురు రూపకల్పన చేసిన ఒక పరివర్తన కార్యక్రమం అని ఇందులో సులభమైన యోగ సాధనలు, సెషన్లు, సద్గురు సూచనలతో రూపొందించిన ప్రక్రియలు ఉంటాయన్నారు. శాంభవి మహాముద్ర క్రియ అనే శక్తివంతమైన 21 నిమిషాలలిశాంభవి మహాముద్ర అనే క్రియ యోగ సాధన ఉంటుందని తెలిపారు. దీనివల్ల వత్తిడి,భయం ,అలర్జీ, బీపీ , ఆందోళన ఉపశమనం కలుగును మరియు చాలా ఉపయోగములు కలవు వివరాలకు 7981757532/ 7795228317 ఫోన్ చేయవచ్చునని రవితేజ తెలిపారు. రిజిస్ట్రేషన్ లింక్ ను : isha.co/ieatp ను పొందగలరు.

## నేడు హనుమంత వాహనోత్సవం



**కదిరి, మేజర్ న్యూస్:** ఖాద్రి లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా (మంగళవారం రాత్రి) హనుమంత వాహనంపై స్వామివారు తిరువీధుల్లో ఊరేగనున్నారు. స్వామివారికి వివిధ రకాల పుష్పాలంకరణ గావించి హనుమంత వాహనంపై తిరువీధులలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉత్సవానికి ఉభయ దారులుగా జొన్న వీరయ్య, జొన్న వీర శేషయ్య కుటుంబ సభ్యులు వ్యవహరిస్తారు.

## యువ దంపతుల సేవా స్ఫూర్తి... గ్రామాభివృద్ధికి నూతన దిశ



**తనకల్లు, మేజర్ న్యూస్:** గ్రామాల అభ్యున్నతిలో యువత పాత్ర ఎంతో కీలకమని మరోసారి రుజువైంది. మండల పరిధిలోని గుర్రం బైలు గ్రామంలో నిర్మాణంలో కొనసాగుతున్న శ్రీ సీతారాముల స్వామి దేవాలయానికి యువత ముందుకు రావడం ఆదర్శంగా నిలిచింది.ఆలయ నిర్మాణానికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ యువ నాయ కుడు రాజ్‌కుమార్, స్వాతి దంపతులు తమ వంతు సహ కారంగా రూ.25,000 లను సోమవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కో–కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో భక్తి భావంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజ్‌కు మార్ వంటి యువ కులు రాజకీయ చైతన్యంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి యువతే మార్గదర్శకులుగా నిలవాలని, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హరి నాయక్, నాగభూషణం, శీన, నాగార్జున, వెంకటేశులు, తిరుప తయ్య తదితరులు పాల్గొన్నారు. యువ దంపతుల సేవా భావాన్ని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోమవారం రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి వైద్య ఆస్పత్రి ద్వారా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్ పర్సన్ మన్సూర్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరానికి 50 మంది పాల్గొన్నాన్నారు. అందులో 14 మందికి కంటి అద్దాలు, 15 మందికి ఆపరేషన్ కొరకు పంపించడం జరిగిందని తెలియజేశారు. అలాగే ఆపరేషన్ల కొరకు వెళ్లే వారికి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల వారికి నీరు, మజ్జిగ, అరటి పండ్లు కూడా అందించడం జరిగిందన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ఫ్రెండ్స్ ట్రస్ట్ కి కంటి పరీక్షలకు వచ్చే ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థినులకు బెడ్‌షీట్లు పంపిణీ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను సోమవారం ఎంఈఓ తిరుపాల్ నాయక్, పరిపాలనాధికారి అశోక్ రెడ్డిలు తనిఖీ చేసి విద్యార్థినులతో ముచ్చటించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వారి చేతుల మీదుగా విద్యార్థినులకు వడ్డించారు. సమగ్ర శిక్ష నుండి సరఫరా అయిన బెడ్ సీట్లు ఒక్కో విద్యార్థినులకు రెండు చొప్పు న అందజేశారు. కార్యక్రమంలో ఎస్ ఓ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈఈఎల్ ఒలంపియాడ్‌లో విజయకేతనం ఎగురవేసిన శ్రీ శ్రీనివాస స్కూల్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈఈఎల్ ఒలంపియాడ్ 2025–26 సంవత్సరములో పట్టణములోని శాంతినగర్ లో గల శ్రీ శ్రీనివాస స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని హెడ్మాస్టర్ వెంకట పెరుమాళ్, డైరెక్టర్ యశ్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1వ తేదీ అనంతపురంలోని ఏబిసి స్కూల్లో నిర్వహించిన ఈఈఎల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ఒకటవ తరగతి అబ్బాయి ఈక్షిత్ మొదటి బహుమతిని, వైష్ణవి రెండవ తరగతి ద్వితీయ బహుమతిని, దీక్షిత మూడవ తరగతి మొదటి బహుమతిని, అష్రాఫ్, కార్తికేయ నాలుగవ తరగతి ద్వితీయ స్థానమును, ఐదవ తరగతిలో హేమిక ద్వితీయ బహుమతులు సాధించి విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ డైరెక్టర్లతో పాటు కరెస్పాండెంట్ వరలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన అలంకరణలో ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రయాణికుల సేవలను మరింత ఆకర్షించేందుకు ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ డిపో మేనేజర్ సత్యనారాయణ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణమును, వివిధ గదులను నూతన పెయింటింగ్ తో నూతనంగా అలంకరింపజేశారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ ఐదు లక్షల నిధులు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులను ఆకర్షించే విధంగా, మరిన్ని సేవలను అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పూల మొక్కలు, త్రాగునీరు, ఆర్వో వాటర్ క్యాన్స్, టాయిలెట్ మరమ్మత్తులు చేసి పరిశుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ఆవరణలో ప్రయాణికులు వేచి ఉండుటకు గతంలో ఉన్న కుర్చీలను తొలగించి కొత్త కుర్చీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తదుపరి ఎండాకాలంలో దృష్టిలో ఉంచుకొని చల్లదనం కోసం ఫ్యాన్లు వినోదం కోసం టీవీలను కూడా అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రయాణికులు సమాచారం కొరకు ఏపి సేవలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియజేయుటకు బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాతల సహకారంతో చిన్న పిల్లలు ఉండు ప్రయాణికులు పాలిచ్చుటకు ప్రత్యేకంగా ఒక బేబీ ఫీడింగ్ రూమును కూడా ఏర్పాటు చేయడం (రోటరీ క్లబ్ ద్వారా) జరిగిందని తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## విశేష అలంకరణతో మన్మథోత్సవ వేడుకలు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాలే వీధిలో మన్మథోత్సవ వేడుకలు మార్చి 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అధ్యక్షులు గిర్రాజు పద్మనాభం, ఉపాధ్యక్షులు జాగంటి కృష్ణమూర్తి, మల్లక రాఘవ, గిర్రాజు నాగరాజు, కార్యదర్శులు డిఎస్ ఆనంద్, దడే కుల్లాయప్ప, నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 94 సంవత్సరాలుగా ఈ వేడుకలను జరుపుతున్నామని తెలిపారు. రెండవ రోజు మన్మథ విగ్రహాలకు పట్టు వస్త్రాలతో చేసిన అలంకరణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. మన్మథ ఉత్సవ విగ్రహాలకు అలంకరణను చీరసాగరం హరి, మల్లక పావన్న నిర్వహించారని, విగ్రహాలకు వస్త్ర దాతలుగా మహారాణి టెక్స్టైల్స్ అంజుమన్ సెంటర్ ధర్మవరం వారు వహించారని తెలిపారు. కమిటీ అనుమతితోనే వేషములు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రుద్ర బాలకృష్ణ, జుజారు శేషు, కోటం దేవానంద్, బాలారెడ్డి, చంద్రతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే అక్షరాంధ్ర లక్ష్యం

– ఎంపీడీవో రామారావు





అమరాపురం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల విద్యాశాఖ 'అక్షరాంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల కేంద్రంలోని స్థానిక హేమ మండల సమైక్య కార్యాలయం నందు చాలాంధ్ర శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు అన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర పథకం 'ఉల్లాస'తో అనుసంధానం చేసుకుని, అక్షరాంధ్రను అమలుకు అనుమతిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అందులో భాగంగానే గ్రామ వార్డు సచివాలయాల సర్వే ప్రకారం రాష్ట్రంలో 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సులు మండలంలో 1910 మంది నిరక్షరాస్యులుగా ఉన్నారని అందులో ఉపాధి హామీ కూలీల నుండి 300 మంది మరియు డిఆర్డిఏ నుండి 1610 మంది వయస్సులను గుర్తించడం జరిగిందని, వారందరినీ అక్షరాస్యులుగా మార్చడం లక్ష్యంగా అక్షరాంధ్ర శిక్షణ తరగతుల కార్యక్రమ నిర్వహించడం జరుగుతోందని ఆయన అన్నారు. అలానే ఐదు మండలాల అక్షరాంధ్ర సూపర్వైజర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి లన్నర్ కు 100 గంటల శిక్షణ తరగతులు ఉన్నదాంట్లో ఇప్పటికే 80 గంటలు తరగతులు నిర్వహించామని అందులో భాగంగా ఈనెల 4వ తేదీన ఫ్రీ ఫైనల్ పరీక్ష వారి క్షేత్రస్థాయిలోనే పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. వారికి మాతృభాష చదవడం, రాయడం, కూడికలు, తీసివేతలు లాంటి చిన్నపాటి లెక్కలపై అవగాహన కలిగేలా వారికి ప్రాథమికాంశాలను బోధిస్తున్నామని, అలాగే డిజిటల్, ఫైనాన్షియల్, ఆరోగ్యం, న్యాయ అంశాలపైనా అవగాహన కల్పించడం, వలంటీర్లను నియమించి వారి ద్వారా వయోజనులకు బోధించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లను ఇందుకోసం వినియోగించుకోవచ్చని ఉదయం, సాయంత్రం, వారాంతాల్లో తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్లు అధికారికంగా అందిస్తామని వారు పేర్కొన్నారు. ఇప్పటికే నాగవనపల్లి గ్రామం నందు వాలంటీర్ అంబిక టీం సభ్యులు అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షరాంధ్ర చైర్మన్ ఎంపీడీవో రామారావు, కన్వీనర్ ఏపీఎం ముత్యాలప్ప, సీసీలు వీరేష్, భాస్కర్, నాగరాజు, ఆనిమేటర్లు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి 25 కుటుంబాలు చేరిక



పెనుకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం మంత్రి కార్యాలయంలో వైసిపి నుండి టిడిపి పార్టీలో చేరిన 25 కుటుంబాలు రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెనుకొండ నియోజకవర్గ సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు గ్రామపంచాయతీ బుస్సయ్యగారి పల్లి గ్రామానికి చెందిన 25 వైసిపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవిత వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పారదర్శక పాలన అందిస్తోందన్నారు. ముఖ్యంగా పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న రహదారులు, విద్యాసంస్థలు, వసతిగృహాలు, తాగునీరు, విద్యుత్ వంటి అభివృద్ధి పనులు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమైందని, ప్రజల ఆశలు నెరవేరలేదని భావించిన వైసిపి నాయకులు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. చేరిన కుటుంబాలు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ నాయకత్వంలో పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ పనులు వెంటనే ప్రారంభించండి

- పెండింగ్ బిల్లులు త్వరలోనే విడుదల చేస్తాం
- ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- పిఏబిఆర్ కుడికాలువ పరిధిలో చెరువులకు నీరందించే విషయంపై సమీక్ష



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జల జీవన్ మిషన్ నిధులతో పిఏబిఆర్ నుంచి అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాలకు తాగునీరు అందించే పనులను వెంటనే ప్రారంభించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఈ పనులకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఆత్మకూరు మండలంలో 19 గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.50.45 కోట్లతో పనులు చేపట్టగా రూ.33 కోట్ల వరకు పనులు పూర్తయ్యాయన్నారు. ఇంకా 400మీటర్ల పైప్ లైన్ పనులు ఇతర పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అలాగే అనంతపురము రూరల్ మండలంలో రూ.39.71 కోట్లతో, 31 గ్రామాలకు నీరందించేందుకు... తాగునీటి ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టారన్నారు. ఇందులో రూ.18 కోట్లతో పనులు పూర్తయ్యాయని.. మెయిన్ పైప్ లైన్ పనులు ఆత్మకూరు నుండి అనంతపురం సమీపం వరకు పూర్తి చేసినట్టు అధికారుల వివరించారు. ఇంకా 17వందల మీటర్ల పైప్ లైన్ పనులు, ఇతర పనులు పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇంత వరకు రెండు పనులకు రూ.51 కోట్లు వరకు బిల్లుల చెల్లించారన్నారు. ఇంకా రూ.39.16 కోట్ల రూపాయలు మంజూరు చేయాల్సి ఉండగా ప్రస్తుతం రూ.22 కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించాల్సి ఉన్నదన్నారు. అయితే ఈ అంశానికి సంబంధించి ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత వివరించారు. వారు వెంటనే నిధులు మంజూరుకు అంగీకరించారన్నారు. అందుకే కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేస్తారన్నారు. రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని.. ఈ వేసవిలోని నిర్దేశిత గ్రామాలకు తాగునీరు అందేలా చూడాలన్నారు. పెండింగ్ బిల్లులకు సంబంధించిన అన్ని నివేదికలు సిద్ధం చేయాలని కూడా ఆదేశించారు. మరోవైపు పీఏబీఆర్ అధికారులతో కూడా సమీక్ష నిర్వహించారు. రాప్తాడు మండలం, గొల్లపల్లి సమీపంలోని పీఏబీఆర్ కుడి కాలువ, నుంచి మరూరు, ముక్తాపురం వైపు ఉన్న చెరువులకు నీరు అందించే విషయం గురించి చర్చించారు. కుడి కాలువ పరిధిలో ఉన్న ప్రతి చెరువుకు ఈసారి కచ్చితంగా నీరు అందించాలని ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

# వేసవిలో నీటి కష్టాలు రానీయొద్దు

## ఎంపీపీ భువనేశ్వర్ రెడ్డి



**తాడిమర్రి మేజర్ న్యూస్ ;-** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీపీ భువనేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఉద్విగ్న భరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమావేశంలో ప్రధానంగా చర్చించారు. గ్రామాల వారీగా నీటి వనరుల స్థితిగతులను సమీక్షించి, అవసరమైన చోట మోటార్లు, ట్యాంకర్లు, పైపులైన్ మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. చాలాకాలంగా సర్వసభ్య సమావేశాలు జరుగుతున్నప్పటికీ, సమస్యల పరిష్కారం దిశగా స్పష్టమైన పురోగతి కనిపించడం లేదని కొంతమంది ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశాల్లో లేవనెత్తిన సమస్యలు అమలు దశకు చేరడం లేదని వారు అభిప్రాయపడ్డారు.ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిడిగల్లు భూషణ్ భావోద్వేగ భరితంగా తన ప్రసంగాన్ని వినిపించారు. సర్పంచిగా ఎన్నికై ఐదు సంవత్సరాలు రెండు నెలలు పూర్తవుతున్నాయని, ఈ కాలంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నామని తెలిపారు. పదవీ కాలం ముగియబోతున్న నేపథ్యంలో ఆయన కంటతడి పెట్టి భావోద్వేగానికి లోనయ్యారు.మండల కేంద్రంలో ప్రయాణికుల కోసం బస్సు షెల్టర్ లేకపోవడం తీవ్ర అసౌకర్యానికి దారితీస్తోందని సభ్యులు పేర్కొన్నారు. అదేవిధంగా సులభ్ కాంప్లెక్స్ లేక మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ సమీపంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆస్పత్రి, ఎన్ఆర్జిఎస్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు తమ తమ విభాగాల పనితీరును వివరించారు. పెండింగ్ పనులు, నిధుల వినియోగం, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రంగారావు, డివైఎంపీడీవో విజయ్ శేఖర్ నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం మొత్తం సమస్యలపై చురుకైన చర్చలతో సాగి, పలు అంశాలపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

### ప్రజా ఫిర్యాదుల కోసం

# టోల్ ఫ్రీ నంబర్ ప్రారంభం...

## జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** వినియోగదారుల హక్కులను కాపాడడం మరియు నిత్యావసర వస్తువుల సరఫరాలో పారదర్శకత కోసం జిల్లా యంత్రాంగం కొత్త ఫిర్యాదుల వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 08555-288566 (టోల్ ఫ్రీ) లేదా ~= కోడ్ స్కాన్ ద్వారా రేషన్ దుకాణాలు (ణవవజ్ఞుఎ 2 ూఎష్ట్రవవఎవ): గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్ రసీదు కంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేసినా. రేషన్ డీలర్ బరువు తక్కువగా ఇచ్చినా లేదా నిత్యావసర సరుకులు సరిగ్గా పంపిణీ చేయకపోయినా.సరుకుల నాణ్యత సరిగ్గా లేకపోయినా వెంటనే ఫిర్యాదు చేయవచ్చునన్నారు.తక్కువ పరిమాణంలో ఇంధనం పోసినా లేదా ఇంధన నాణ్యతపై అనుమానం ఉన్నా ఫిర్యాదు చేయవచ్చు (వినియోగదారులు ఫిల్టర్ పేపర్ పరీక్ష అడిగి తెలుసుకోవచ్చు) అని,బంకుల్లో తాగునీరు, ఎయిర్ వంటి కనీస సౌకర్యాలు లేకపోయినా, సిబ్బంది ప్రవర్తన సరిగ్గా లేకపోయినా సమాచారం అందించవచ్చునన్నారు.ప్రతి వినియోగదారుడు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని అక్రమాలను అరికట్టాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

### సంజీవని సేవా చారిటబుల్ ట్రస్ట్

# అంబులెన్స్‌కు ఆర్థిక సాయం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆఖరి మజిలీ నిస్సహాయ స్థితిలో జీవిస్తూ మృతి చెందిన గుర్తు తెలియని మృతులకు దైవ కార్యమైన (అంతిమ సంస్కారాల) కార్యానికి అంబులెన్స్ నిమిత్తమై బంక వెంకట్ నారాయణ రెడ్డి, గడ్డం కృష్ణ వర్ధన్ రెడ్డిలను సంప్రదించగా రూ. 1.50లక్షలు అందజేసినట్లు సంజీవని సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. సంజీవిని బృందం సభ్యులు గత పది సంవత్సరాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యానికి అవసరమైన అంబులెన్స్ వాహన ఏర్పాటుతో సేవలు మరింత వేగంగా జరిగే అవకాశం ఉందన్నారు. కార్యానికి దాతలు అందించిన సహకారం మరువలేనిదని సంజీవిని సేవ బృందం, సంస్థ నిర్వాహకులు సంజీవిని రమణ రెడ్డి సంస్థ సభ్యులు ప్రవీణ్, సరోజమ్మ సంజీవని సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.

# స్పందనకు 17 ఫిర్యాదులు

## ప్రతి ఒక్కరు జవాబుదారిగా పని చేయాలి కమిషనర్ జస్వంత రావు



**అనంతపురం కార్పొరేషన్ మేయర్ న్యూస్ ..** అనంతపురం నగరపాలక సంస్థలో స్పందన ఫిర్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, స్పందన సమస్యలకు సకాలంలో పరిష్కరించాలని సోమవారం నగరపాలక సంస్థలో జరిగిన స్పందన కార్యక్రమంలో కమిషనర్ జస్వంత్ రావు పాల్గొన్నారు. ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన సమస్యలను ఆయన ఓపిగ్గా విన్నారు. సంబంధిత అధికారులకు సమస్యలను ఫార్వర్డ్ చేయాలని కిందిస్థాయి సిబ్బందిని ఆదేశించారు. రెవెన్యూ, జనన మరణ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ తదితర విభాగాల అధికారులు జవాబుదారీ గా పని చేయాలన్నారు. స్పందనకు మొత్తం 17 ఫిర్యాదులు వచ్చాయి, వచ్చిన వాటిని ప్రతి అర్జీ క్వాలిటీగా పరిశీలించి వాటిని సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్ ఈ చంద్రశేఖర్ , టి పి ఓ ఓంకార్ , ఈ ఈ చంద్రశేఖర్,డి ఈ సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రెవిన్యూ క్లినిక్‌తో సమస్యలను

# సత్వరమే పరిష్కారం చేస్తాం...



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** రెవెన్యూ క్లినిక్ ద్వారా రైతులకు సత్వరమే సమస్యను పరిష్కారం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు, జిల్లా కేంద్రంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ ద్వారా రైతులు సమస్యలను మాకు తెలిపితే వెంటనే పరిష్కారం చేస్తామని తెలిపారు, ఈ విషయమై మండల పరిధిలోగల సిరివరం గ్రామంలో చౌడమ్మ అనే రైతు వన్ బి నందు సర్వే నంబర్ క్లాసిఫికేషన్ అన్నోన్ అని పొరపాటున పడింది రెవెన్యూ క్లినిక్ ద్వారా పొరపాటు పడిన వన్ వీ నందు అర్జీ పరిష్కారం చేసి వారికి అందించడం జరిగింది, వెంటనే సమస్యను పరిష్కరించి అక్కడికక్కడే వన్ వీ కూడా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో ఆనంద్ కుమార్ చేతుల మీదుగా అందించడం జరిగింది, ఈ విషయమై చౌడమ్మ సంతోషం వ్యక్తం చేశారు.

### మహిళల సాధికారతే లక్ష్యం..

# అవగాహనే ఆయుధం!!

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా చర్చ్ స్కూల్‌లో వ్యాసరచన పోటీలు!!**





**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పోలీసుశాఖ నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా నగరంలోని స్థానిక చర్చ్ స్కూల్‌లో మహిళా పోలీస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు.

**అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యం**

విద్యార్థుల్లో మహిళల పట్ల గౌరవ భావన, లింగ సమానత్వ దృక్పథం, చట్టపరమైన అవగాహన పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డీఎస్పీ స్వయంగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా మాట్లాడుతూ, మహిళల భద్రత, గౌరవం ప్రతి కుటుంబం నుంచే ప్రారంభం కావాలని సూచించారు. చిన్న వయస్సు నుంచే బాలురు, బాలికల్లో సమానత్వ భావన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా మహిళా హెల్ప్‌లైన్, శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని, సమస్యలు ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని కోరారు. "విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణకర్తలు. చిన్న వయసు నుంచే లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించుకోవాలి" అని డీఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది, శక్తి టీమ్స్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**సమాజ మార్పుకు విద్యార్థులే బాటసారులు**

మహిళల సాధికారత, భద్రత, గౌరవం కోసం పోలీసుశాఖ చేపడుతున్న ఈ తరహా అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో మంచి మార్పుకు దోహదపడుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఏపీ మహిళా ఉద్యోగుల

# మహిళ సంఘం ఎంపిక



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా మహిళా శాఖ ఆవిర్భావం జరిగింది. పుట్టపర్తి మామిళ్ళకుంట క్రాస్ లోగల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయం లో సత్యసాయి జిల్లాలోని వివిధ తాలూకాల ప్రతినిధులు హాజరై నూతన మహిళ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీదేవి మోహన్ ,జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి రామాంజనేయులు, యాదవ్,తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా ఎస్ లోకేశ్వర్ రెడ్డి, వ్యవహరించి నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలిగా శ్యామల , కార్యదర్శిగా అయ్యగారి రజిత. ఆర్థిక కార్యదర్శిగా జుగ్నూ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ మోహన్ మాట్లాడుతూ ఉద్యోగుల గుండె చప్పుడు అయిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని క్షేత్రస్థాయి లోకి తీసుకెళ్లి సంఘం లో చేరాల్సిన ఆవశ్యకతను తెలియచేయాల్సిన అవసరం కార్యవర్గం పై ఉందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో 7 వ తేదీన జరిగే మహిళా దినోత్సవం సభ కి జిల్లా నుంచి వందలాది తరలి వెళ్లాలన్నారు. సంఘం విస్తృతం కావడం లో మహిళ పాత్ర గొప్పదని కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సలహాదారులు ప్రకృతిని కదిరి డివిజన్ అధ్యక్షులు హరి ప్రసాద్, మడకశిర తాలూకా అధ్యక్షులు నటరాజ్ పెనుగొండ తాలూకా అధ్యక్షులుగా ఖాదర్, ధర్మవరం కార్యదర్శి శ్రీ ఓబులేష్ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం





**చిలమత్తూరు మేజర్ న్యూస్:-** బూనీల సమేత శ్రీ లక్ష్మీ నరసింహుని కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో నిర్వహించిన శ్రీ భూనీల సమేత లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కనుల పండుగుగా జరిగింది సోమవారం తెల్లవారుజాము నుండి స్వామివారికి విశేష అభిషేక పూజ అలంకరణ నిర్వహించారు సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపుడైన నృసింహుని కళ్యాణం ను వీక్షించడానికి ముక్కోటి దేవతలు హాజరవుతారని పురాణ కథనం స్వామివారి కళ్యాణం చూడడానికి రెండు కళ్ళు చాలలేదు నరసింహుని కళ్యాణం కోసం ఏర్పాటుచేసిన వేదిక ఎంతో గాను ఆకట్టుకుంది శ్రీవారి కళ్యాణం నేపథ్యంలో ఆలయ ప్రాంగణం తో పాటు ఆలయం మొత్తం వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు నరసింహుని కళ్యాణాన్ని వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం మొత్తం కిటకిటలాడింది స్వామివారికి కరే కుమార్, సుస్మిత, పట్టు వస్త్రాలు సమర్పించారు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మరియు కోఆర్డినేటర్ రంగారెడ్డి, నందీశప్ప, అంజనప్ప, అశ్వతప్ప, ముద్దన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు ప్రముఖులు శ్రీవారి కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి ముత్యాల తలంబ్రాలను స్వీకరించారు



### పల్లకిపై వచ్చిన నరసింహుడు

సర్వ అలంకృతుడైన శ్రీ భూనీలా సమేత లక్ష్మీ నరసింహ స్వామి మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో పల్లకిపై మంగళ వాయిద్యాలు నడుమ కళ్యాణ మండపం దగ్గరకు చేరుకున్నారు అప్పటికే వేదిక మీద ఉన్న భక్తులు లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా గోవిందా అంటూ కీర్తించగా ఆలయం మొత్తం గోవింద నామస్మరణతో మరుమోగింది అర్చక పండితులు శ్రీవారి కల్యాణోత్సవం విశిష్టతను భక్తులకు వివరించారు ముక్కోటి దేవతలు వీక్షించే స్వామివారి వివాహాన్ని సాక్షాత్తు బ్రహ్మదేవుడే దగ్గర ఉండే జరిపిస్తారని భక్తుల నమ్మకం వేద మంత్రోచ్చారణ శ్రీవారికి ప్రతిరూపంగా నరసింహ ప్రసాద్ వేద పండితుడు మంగళ సూత్రాలను బూనీలా సమీత అమ్మవార్లకు అలంకరించారు దీనితో నరసింహుని కళ్యాణం పూర్తయింది అనంతరం భక్తులందరికీ తలంబ్రాలు పంచిపెట్టారు ఆనవాయితిలో భాగంగా భక్తులు స్వామి వారికి చదివింపులు సమర్పించారు అనంతరం కళ్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

# ఆసుపత్రిలో కలకలం..

ఆగని వసూళ్ల పర్వం..
డ్యూటీ రోస్టర్ పేరుతో అక్రమ వసూళ్లు..
స్వరూపం మాటున అక్రమ వసూళ్ల దందా

**అనంతపురం, మేజర్ న్యూస్ మార్చి 02**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తో పటు దీనికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అక్రమ వసూళ్ల వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీ అంశంగా మారింది. ప్రధానంగా ఇక్కడి ఉన్నతాధికారిని తన సమీప బంధువు కనుసన్నలలో మొత్తం వ్యవహారాన్ని నడుపుతున్నట్లుగా తీవ్రమైన ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని




కీలక పదవి అనుభవిస్తున్న సదరు ఉద్యోగికి అదే స్థానంలో కొనసాగించేందుకు భారీ ముడుపులను స్వీకరించిందని ఆసుపత్రిలో పెద్ద ఎత్తున దుమారం జరిగింది. ఇందుకు ప్రధానంగా ఆయా విభాగాలలో ఏళ్ల తరబడిగా విధులు నిర్వహిస్తున్న వారిని ఇతర ప్రాంతాలకు కేటాయించేందుకు పెద్ద ఎత్తున నిర్ణయాలు తీసుకున్నారు. అయితే ఇందులో భాగంగా సదరు ఉద్యోగిని మార్చకుండా అదే స్థానంలో కొనసాగించేందుకు పదివేల రూపాయలను ముడుపులుగా స్వీకరించిందని తీవ్ర దుమారం రేగుతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎవ్వరిని కదిలించిన ఇదే వ్యవహారం పెద్ద ఎత్తున చర్చకు తావిస్తోంది. ప్రధానంగా రోస్టర్ వ్యవహారం తలకిందులు అయిన నేపథ్యంలో భారీ ఎత్తున ముడుపులకు తెరలేపిందని విమర్శలు వినిపిస్తున్నాయి.




### స్వరూపం మాటున వ్యవహారం

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీలక పదవిని అనుభవిస్తున్న సదరు ఉన్నతాధికారిని ఆసుపత్రి ప్రాంగణంలో సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న సదరు తమ సమీప బంధువు కనుసైగా మేర మొత్తం వ్యవహారాన్ని గుట్టు చప్పుడు కాకుండా వ్యవహరిస్తోందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు ఆమెను పావుగా వాడుకొని ఆమె ద్వారా వసూళ్లకు తెరలైపోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కూడా మామూళ్లను వసూలు చేసేందుకు ఏజెంట్లను ఏర్పాటు చేసి వారి ద్వారా ఈ వ్యవహారాన్ని చక్కబెడుతుందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దల వ్యవహారం కూడా అలాగే ఉండడంతో వారు కండ్లు మూసుకొని వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఆరోపణలొచ్చిన విమర్శలు వచ్చిన ఏమి పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న వారి దౌర్భాగ్యమైన పరిస్థితికి ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన వ్యవహారాలకు వారు వంతు పలుకుతున్నారని విమర్శిస్తున్నారు. వారు కూడా తిలాపాపం తలా పిడికెడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలోనే ఈ వ్యవహారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతోంది.

### ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు అదృశ్యం..

**రొళ్ల మేజర్ న్యూస్:**సత్యసాయి జిల్లా రొళ్ల మండలంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు అదృశ్యం కావడం కలకలం రేపింది.రొళ్ల మండల పరిధిలో గల హెచ్,టి,హళ్లి,వద్రహట్టి,గ్రామానికి చెందిన ఒకే ఇంటికి చెందిన మహిళలు పిల్లలు కనిపించకుండా పోవడంతో బంధువులు గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఈ విషయంపై అదృష్టమైన వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని అదృశ్యమైన వ్యక్తుల కోసం చర్యలు చేపట్టామని దీనికి గల కారణం అదృశ్యమైన నలుగురు వ్యక్తుల్లో లక్ష్మి అనే వ్యక్తి భర్త ప్రతిరోజు పెట్టే వేధింపులు భరించలేకనే నలుగురు వ్యక్తులు కనబడకుండా పోయారని రొళ్ల,ఎస్సై,గౌతమి తెలియజేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



### నిర్దేశించిన సమయానికి నాణ్యతగా రోడ్ల నిర్మాణం జరగాలి

అధికారులు, కాంట్రక్టర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి మేజర్ న్యూస్:** నిర్దేశించిన సమయానికి నాణ్యతగా రోడ్ల నిర్మాణం జరగాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. రామగిరి మండలం నసనకోట గ్రామంలో రూ.55లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. రోడ్లు నాణ్యతగా నిర్మిస్తున్నారా లేదా అన్నది ఆరా తీశారు. ఇంకా మండల పరిధిలో ఎక్కడెక్కడ రోడ్లు అవసరం అన్నది అధికారులు, టీడీపీ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులన్నీ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా పనుల్లో ఆలస్యం ఉండకూదన్నారు. కొత్త రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరవుతాయని.. మండల పరిధిలో పలు చోట్ల జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి కూడా సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ 20నెలల్లోనే అభివృద్ధి పనులు మండలంలో జరిగాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

### నేడు హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయం మూత

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయం ను నేడు 3-3-2026 మంగళవారం రోజున చంద్ర గ్రహణం వలన ఆలయం ను మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీ నరసింహ రాజు తెలిపారు. తిరిగి బుధవారం ఉదయం 8గంటలకు ఆలయం ను తెరుస్తాము అని ఆయన తెలిపారు. భక్తులు అందరూ ఈవిషయం ను గ్రహించవలసిందిగా ఆయన పేర్కొన్నారు.

### సాయిబాబా ఆలయంలో
# ఆభరణాల దొంగతనం!!

**అనంతపురం సాయిబాబా గుడిలో వింత ఘటన!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని గుడిలో వింత సంఘటన చోటుచేసుకుంది. భక్తి పేరుతో దేవుడి ఆభరణాలపై కన్నేసిన ఓ వ్యక్తి చివరకు పోలీసుల వలలో చిక్కుకున్నాడు.

**భక్తి నుంచి దొంగతనానికి.. :** ప్రతిరోజూ గుడికి వెళ్లి సాయిబాబాను అమితంగా ప్రేమించి, భక్తిశ్రద్ధలతో పూజలు చేసే ఓ వ్యక్తికి అకస్మాత్తుగా విచిత్ర ఆలోచన కలిగింది. "సాయిబాబా ఆభరణాలను తన వద్ద ఉంచుకుని పూజ చేస్తే మరింత దగ్గర అవుతాను" అన్న భావనతో గుడిలో ఉన్న బంగారు నగలను అపహరించాడు.ఆభరణాలను ఇంటికి తీసుకెళ్లిన అనంతరం, తన చర్య తప్పు అని గ్రహించినట్లు తెలుస్తోంది. వాటిని తిరిగి ఇవ్వాలని నిర్ణయించుకుని మళ్లీ గుడికి బయలుదేరాడు.

**సీసీ ఫుటేజీతో ముసుగు తొలగింపు :** అయితే ఆలయంలో అమర్చిన సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా పోలీసులు అతన్ని గుర్తించారు. గుడి పరిసరాల్లో అనుమానాస్పద కదలికలు కనిపించడంతో వెంటనే అదుపులోకి తీసుకున్నారు.దొంగతనం చేసిన ఆభరణాలను స్వాధీనం చేసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.**ఎవరు ఈ భక్తుడు? :** స్థానికుల సమాచారం ప్రకారం, నిందితుడు గతంలో గ్రంథాలయ శాఖలో ఉద్యోగం నిర్వహించేవాడు. అనంతరం ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా సాయిబాబా భక్తిలో నిమగ్నమయ్యాడు. ఇటీవల కుటుంబ సమస్యల కారణంగా భార్యతో విభేదాలు తలెత్తి, తీవ్ర మానసిక ఆందోళనలో జీవనం కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది.

**భక్తి తప్పు దారి పట్టితే... :** భక్తి ఎంత ఉన్నా చట్టానికి విరుద్ధంగా వ్యవహరించడం తప్పే అని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. దేవాలయంలో దొంగతనం చేయడం తీవ్రమైన నేరమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అక్రమ ఉద్యోగులను మెడికల్ కాలేజ్ నుండి తొలగించండి

**అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**

**అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి**



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న అక్రమ ఉద్యోగులు . మూర్తి మరియు ఓబులేసులను తక్షణమే తొలగించాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ ఐ ఎస్ బి ఆధ్వర్యంలో ఈరోజు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ సమావేశంలో అధికారిక ఫిర్యాదు సమర్పించారు. అనంతరం అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి మాట్లాడుతూ . మూర్తి నియామకం లో లోకల్ రిజర్వేషన్ నిబంధనలు (ఆర్టికల్ 371-ఙ, +.వా 674 -- 20-10-1975) ఉల్లంఘించబడినట్లు,లిబి మరియు ల్రా. ఓబులేసు ఉద్యోగం పొందే సమయంలో డి ఎం ఎల్ టి అర్హత లేకపోవడం వల్ల నియామకం పూర్తిగా అక్రమమని అధికారులకు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే కళాశాల ప్రిన్సిపల్ మెమోలు జారీ చేసినప్పటికీ, విచారణ నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వారిని కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ ఆరోపించారు . పూర్తి ఫైల్ జిల్లా కలెక్టర్ వద్ద ఉన్న నేపథ్యంలో, తక్షణమే తొలగింపు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ అక్రమ నియామకాలపై న్యాయపరమైన చర్యలు తీసుకొని అనంతపురం జిల్లా నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వీ విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి నాయకులు ప్రదీప్, విజయ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం..

**2 గంటల నుంచి నసనకోట ముత్యాలమ్మ ఆలయం మూసివేత....**
**-దేవాదాయ శాఖ అధికారి వెంకటేష్**




రామగిరి మేజర్ న్యూస్: నేడు సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా రామగిరి మండలంలో ప్రఖ్యాతి గాంచిన నసనకోట ముత్యాలమ్మ దేవాలయం ను చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతోంది అని దేవాదాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఆలయాన్ని మూసివేయనున్నట్లు వారు భక్తులకు తెలిపారు.?గ్రహణం ముగిసిన తర్వాత ఆలయాన్ని సంప్రోక్షణ (శుద్ధి) చేసి, ఆపై భక్తులకు దర్శనానికి అనుమతిస్తారు. గ్రహణ సమయంలో గర్భాలయంలో ఎలాంటి పూజలు నిర్వహించరు అని భక్తులు గమనించాలి అని ఆయన పేర్కొన్నారు.

# సీమ పెండింగ్ ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వద్దు

**- చివరి ఆయకట్టుకు సాగునీరు అందే వరకు ఉద్యమం ఆగదు**

**-- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ డిమాండు చేశారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామితో కలిసి వెళ్లే గల సమావేశంలో మాట్లాడారు. వర్షాభావ ప్రాంతాలకు నీరు అందించాలనే లక్ష్యంతో కృష్ణా జలాలను మళ్లించే పథకం చేపట్టినప్పటికీ ఆశించిన ఫలితాలు కనిపించడం లేదన్నారు. మూడు లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందించాలనే ఉద్దేశంతో రూపొందించిన పథకం ప్రయోజనం లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. కాలువలు, చెరువులు, జలాశయాల్లో నీరు కనిపిస్తున్నప్పటికీ ఆయకట్టుకు సరైన స్థాయిలో నీరు అందడం లేదన్నారు. కర్నాటక రైతులు నిత్యం సాగులో నిమగ్నమై ఉంటే రైతులు ఏం పాపము చేశారని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ప్రచార ఆర్భాటాలు తప్ప రైతులకు సాగు నీరు అందించడంలో విఫలం చెందారని పేర్కొన్నారు. హంద్రీ--నీవా ద్వారా రోజుకు 3,550 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా ఒకవైపు మాత్రమే 10 మీటర్ల వెడల్పుతో కాలువ నిర్మించి, మరోవైపు పనులు వదిలేశారని ఆరోపించారు. హంద్రీ-నీవా సుజల స్రావంతి, హై లెవల్ కెనాల్ ఆధునికీకరణకు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2021--22లో శ్రీశైలం నుండి 21 టీఎంసీలు, 2022--23లో 19.33 టీఎంసీలు, 2023--24లో 17.14 టీఎంసీలు, 2025--26లో 46.7 టీఎంసీలు నీరు తీసుకువచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కుప్పం వరకు నీళ్లు తీసుకువస్తున్నామని ప్రభుత్వం చెప్పుకుంటున్నా, ఆయకట్టుకు సరైన నీరు అందలేదని విమర్శించారు.ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో హంద్రీనీవా, హెచ్‌ఎల్‌సి డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించి రాయలసీమలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్నూలు, నంద్యాల, తిరుపతి, మదనపల్లి, చిత్తూరు జిల్లాల ఆయకట్టుకు నీరు అందించాలని కోరారు.తుంగభద్ర కాలువ ఆధునికీకరణ కోసం గతంలో పాదయాత్ర చేసిన నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. కర్ణాటక సరిహద్దు వరకు నాలుగు వేల క్యూసెక్కుల నీరు వస్తున్నప్పటికీ ఆంధ్ర ప్రాంతంలోకి వచ్చేసరికి 1,500 క్యూసెక్కులకు తగ్గిపోతుందని తెలిపారు. దీని వల్ల 32.5 టీఎంసీల నీరు కోల్పోతున్నామన్నారు.రాయలసీమ ఎత్తిపోతల పథకంను ట్రిబ్యునల్ అనుమతులతో పూర్తి చేసి రోజుకు మూడు టీఎంసీల నీటిని రాయలసీమకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరదల సమయంలో చెరువులు నింపుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

అలాగే సాధ్యం కాని గోదావరి--బనకచర్ల నదుల అనుసంధానం పేరుతో ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని, ప్రస్తుత ప్రాజెక్టుల పూర్తి పనులపైనే దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా రాయలసీమ ఎత్తుపోతుల ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రస్తుత బడ్జెట్లో రూ. 30 వేల కోట్లు కేటాయించాలని సిపిఐ డిమాండు చేస్తుందని రాయలసీమ ఎత్తుపోతుల ప్రాజెక్టు పూర్తి అయితే దాదాపు 30 వేల ఎకరాలు రాయలసీమలో అదనంగా సాగు అవుతుందని ముఖ్యంగా సాగు నీరు పొలాలకు అందాలంటే డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం జరగాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని సిపిఐ ప్రధాన డిమాండు అన్నారు.

రాయలసీమ రైతుల ప్రయోజనాల కోసం, సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలనే ప్రధాన డిమాండుగా ఉద్యమ కార్యాచరణ రూపొందించు కొని ముందు రాయలసీమ ప్రాంతంలోని ప్రతి మండల కేంద్రంలో సదస్సులు, ధర్నాలు తీవ్ర రూపంలో సిపిఐ ఉద్యమం వుంటుందని

జగదీష్ తెలిపారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు అల్లిపీరా, సిపిఐ రూరల్ మండల సహాయ కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# అక్షర యోధుడికి అందని ఆసరా

**30 ఏళ్ల 'కలం' కృషికి మిగిలింది ఆసుపత్రి మంచమేనా..?**

**చిన్న పత్రికల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఓబుళంపల్లి రామకృష్ణ**

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : మూడు దశాబ్దాల పాటు అక్షరాన్నే ఆయుధంగా చేసుకుని, ప్రజా సమస్యలపై పోరాడిన సీనియర్ పాత్రికేయుడు పుట్టపర్తి మల్లికార్జున నేడు ఆపదలో ఉంటే పలకరించే నాథుడే కరువవ్వడం గర్హనీయమని చిన్న పత్రికల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓబుళంపల్లి రామకృష్ణ విచారకరమన్నారు. సోమవార ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, వ్యవస్థలోని లోపాలను, రాజకీయ నాయకుల నైతిక పతనాన్ని సూటిగా ప్రశ్నించారు.ఈనాడు, వార్త, సూర్య, విశాలాంధ్ర వంటి ప్రముఖ పత్రికలలో చెన్నే కొత్తపల్లి మండల విలేకరిగా మల్లికార్జున చేసిన సేవలు అభినందనీయమన్నారు. ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆసుపత్రి మంచంపై నరకయాతన అనుభవిస్తున్న మల్లికార్జునను చూసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం విచారకరమని ఆయన వాపోయారు. రాజకీయ కార్యకర్తలకు,నాయకులకు చిన్న దెబ్బ తగిలినా క్యూ కట్టే నాయకులు, 30 ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడిన జర్నలిస్టును మర్చిపోవడం దారుణమన్నారు.



**నాడు అవసరం.. నేడు అపరిచితుడా? :** "ఎన్నికల సమయంలో జర్నలిస్టుల చుట్టూ తిరిగే నాయకులకు, నేడు మల్లికార్జున పరిస్థితి కనిపించడం లేదా?" అని రామకృష్ణ ప్రశ్నించారు. ఒక సాధారణ కార్యకర్త చనిపోతే లక్షల సాయం ప్రకటించి ఫోటోలకు ఫోజులిచ్చే ఎమ్మెల్యేలు, మండల స్థాయి నేతలు.. నిష్పక్షపాతంగా వార్తలు రాసిన జర్నలిస్టు ప్రాణాపాయ స్థితిలో ఉంటే కనీసం ఫోన్ చేసి పలకరించే సంస్కారం లేకపోవడం సమాజానికే సిగ్గుచేటన్నారు. జర్నలిస్టులు ఏ పార్టీకి చెందిన వారు కాదని, వారు కేవలం ప్రజల పక్షమని ఆయన స్పష్టం చేశారు. "కలం ఆగదు.. కానీ ఆ కలాన్ని పట్టుకున్న చేయి నేడు అలసిపోయింది. ఆ చేయికి ఆసరా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, స్థానిక నాయకత్వంపై ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టులను ఆదుకోకపోతే, భవిష్యత్తులో ప్రజల తరపున గొంతు ఎత్తేందుకు ఎవరూ ముందుకు రారు" అని ఆవేదన వ్యక్తం చేశారు

# బ్రహ్మసముద్రం పరిధిలో చైన్ స్నాచింగ్ కేసు ఛేదింపు

**రూ. 2.50 లక్షల విలువ చేసే ఒకటిన్నర తులం బంగారు, సెల్ ఫోన్ స్వాధీనం...చైన్ స్నాచర్ అరెస్ట్....10 రోజుల రిమాండ్**

బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ : బండి సుబ్రహ్మణ్యం అలియాస్ రోడ్డా, 37 సం.లు, సోమలదొడ్డి గ్రామం, అనంతపురం రూరల్ మండలంప్రస్తుత నివాసం: గత 7 సంవత్సరాలుగా కంబదూరు మండలం, గుద్దెళ్ల గ్రామం 19 న ఉదయం సుమారు 9:15 గంటలకుబాధితురాలు: తులసి (భర్త: గోపాల్)ఘటన స్థలం: గుంచిరెడ్డిపల్లి గ్రామ సమీపం, బ్రహ్మసముద్రం మండలంకళ్యాణదుర్గం నుండి నంజాపురం గ్రామానికి స్కూటీపై వెళ్తుండగా బండి సుబ్రమణ్యం వెనుక నుండి వచ్చి స్కూటీని ఢీకొట్టి కిందపడేలా చేశాడు. అనంతరం డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించి మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని పరారయ్యాడు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటు.కళ్యాణదుర్గం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రవి బాబు ఆధ్వర్యంలో దర్యాప్తు. కళ్యాణదుర్గం రూరల్ సీఐ శ్రీ నీలకంఠేశ్వర్ పర్యవేక్షణ.



బ్రహ్మసముద్రం ఎస్ఐ సాయికుమార్ సిబ్బంది నిందితుణ్ణి గుర్తించి అరెస్ట్. నిందితుడు పావుగడలో రెండు చైన్ స్నాచింగ్ కేసుల్లో 15 రోజులు జైలు శిక్ష అనుభవించాడు.జైలు నుండి విడుదలైన వెంటనే,అనంతపురం 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో హోండా యాక్టివా స్కూటీ చోరీ.కళ్యాణదుర్గం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముదిగల్లు రోడ్డులో ఒక మహిళ వద్ద నుండి మొబైల్ ఫోన్ చోరీ.నిందితుడిని కళ్యాణదుర్గం కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ 10 రోజుల రిమాండ్ విధించారు.కళ్యాణదుర్గం సబ్-జైలుకు తరలింపు.కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్స్: కాజా, రాజేష్, మంజు, శివన్న, మోహన్ కృష్ణకళ్యాణదుర్గం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వారిని అభినందించారు.

# ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖుమేని హత్య అత్యంత దుర్మార్గం

**ఐక్యరాజ్యసమితి చట్టాలను ఉల్లంఘిస్తున్న నరహంతక రాజ్యాలు**

**దీనిని తప్పు పట్టిన యునైటెడ్ జేపీసీ నాయకులు**



అనంతపురం, మేజర్ న్యూస్ : సోమవారం యు జె ఏ సి ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సి. జాఫర్, అనంతపురం మేయర్ వసీం, దాదా గాంధీ మాట్లాడుతూ ఇరాన్ సుప్రీమ్ నేత ఆయతుల్లా అలీ ఖమేనీ హత్యకు నిరసనగా రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ సంతాపం వ్యక్తం చేయడం జరిగింది. ఇరాన్ సుప్రీం నేత ఆయాతుల్లా అలీ ఖమేనీ 1989లో అధికార పగ్గాలు చేపట్టి 37 సంవత్సరాలు పరిపాలన చేశారు. ఆది నుండి భారతదేశం పాలస్తీనా దేశానికి మద్దతు ఇవ్వడం జరిగింది. కానీ మోడీ ఇజ్రాయిల్ పర్యటన చేసి వాణిజ్య ఒప్పందం అనంతరం రెండు రోజుల లోపల సామ్రాజ్యవాద దేశాలు దాడులకు తెగబడ్డారు. ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాదం, ఇజ్రాయిల్ నరహంతక దేశాలు అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్యసమితి ప్రాథమిక హక్కులను ఉల్లంఘన చేస్తూ ఏకపక్ష దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాము.ఖమేనీ తో పాటు కుటుంబ సభ్యులను, 40 మంది కమాండర్లను హతమార్చడం దుర్మార్గపు చర్య ఒక సంవత్సరం క్రితం అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కూడ బలుక్కొని ఇరాన్ పైన 12 రోజులపాటు యుద్ధం ప్రకటించారు. ఇరాన్ వద్ద అన్వస్త్రాలు తయారు చేసే యురేనియం ఉందని ఉన్మాదపు చర్యలకు పాల్పడుతున్నారు. గతంలో ఇరాక్ లో రసాయనాయుధాలు ఉన్నాయని యుద్ధం ప్రకటించి 5 లక్షల మందిని చంపి సద్దాం హుస్సేన్ ఉరి తీశారు. తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటిదాకా ఎటువంటి రసాయనా ఆయుధాలు లేవు. యుద్ధ పిపాసి అమెరికా సహకారంతో ఇజ్రాయిల్ ద్వారా పాలస్తీనియన్లు పైన దాడులు చేస్తూ మహిళలను పిల్లలను ఊచకోత కోస్తూ 70 వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. యుద్ధం ఆగిన గాజా పైన దాడులు చేస్తున్నారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ పెద్దన్నగా క్రూరత్వంగా వెనిజులా పై దాడి చేసి సైన్యాన్ని చంపి మధుర ఆయన భార్యను కిడ్నాప్ చేసి అమెరికాలో నిర్బంధించడం జరిగింది. చమురు కోసం గల్ఫ్ దేశాల ఆధిపత్యం కోసం కుట్రలు కుతంత్రాల ద్వారా ప్రభుత్వాలను పడగొట్టి అమెరికా తొత్తు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి పూనుకుంటున్నది. అంగీకరించని,మడమ తిప్పని, లొంగని ఇరాన్ సుప్రీమ్ నేత ఆయతుల్లా అలీ ఖమేనీ అంతమొందించడానికి కుట్ర పన్ని సైనిక చర్యకు పాల్పడటాన్ని యూ జె ఏ సీ తీవ్రంగా ఖండిస్తున్నది.ఖమేనీ హత్య తర్వాత ప్రతీకార దాడులతో ఇరాన్ గల్ఫ్ దేశాలలో అమెరికా స్థావరాల పైన దాడులు చేస్తున్నది. దీన్ని వక్రీకరిస్తూ ప్రకటనలు చేస్తున్నారు. రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసులుంటున్నటువంటి సమయంలో ఖురాన్ పఠన మాసంలో దాడులకు తెగబడడం ఉగ్రవాద చర్య అంతేకాకుండా బాంబులు వేసి బడి పిల్లలను చంపడం దాష్టీకం. ఖమేనీ మరణం కంటే ముందు నన్ను చంపుతారని అయినా ఆ మరణం కంటే ఇరాన్ దేశం గొప్పది. శత్రువు ముందు తలవంచ రాదని చెప్పడం జరిగింది. యుద్ధం అమెరికా ఇజ్రాయిల్ ప్రారంభించారు. ముగింపు మేము చేస్తామని ఇరాన్ ప్రకటించింది. భారతదేశానికి ఇరాన్ సహకారం, రష్యా స్నేహం అవసరం కావున అమెరికా ఇజ్రాయిల్ దేశాల దుశ్చర్యలను భారత ప్రధాని మోడీ ఖండించాలని యు జె ఏ సి డిమాండ్ చేస్తున్నది. ఇప్పటికైనా అంతర్జాతీయ చట్టాలు జోక్యం చేసుకోవాలని, ఐక్యరాజ్యసమితి కలుగజేసుకొని యుద్ధం నివారించడానికి ప్రయత్నాలు చేయాలని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ జేఏసీ నాయకులు కార్పొరేటర్ ఇసాక్ మదిని, ముత్తవల్లి షౌకత్, జాకీర్, ఆవాజ్ వలి, సైఫుల్ల బేగ్, హాజీ పీరా, జే యం భాష, సిపిఐ అల్లీ పీరా, జక్రియ, బాబా సాహెబ్, వేముల నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడిగా చాకారి రవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాయలసీమ జిల్లాల అధ్యక్షులుగా కౌకుంట్ల గ్రామానికి చెందిన చాకారి రవిని ఎంపిక చేసినట్లు పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్.జె ప్రకాష్ తెలిపారు. సోమవారం స్థానిక రోడ్లు భవనాలు అతిథి గృహంలో ఆర్ జె ప్రకాష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాయలసీమ జిల్లాల అధ్యక్షునిగా చాకారి రవిని నియమిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పార్టీ కండువా వేసి చాకారి రవిని అభినందించారు. ఇంతటి పెద్ద బాధ్యతను తనకు అప్పగించినందుకు కౌకుంట్ల రవి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమన్వయంతో మాదిగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని కౌకుంట్ల రవి తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ బిల్లులను మంజూరు చేయండి మహాప్రభు

**స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు**



శెట్టూరు, మేజర్ న్యూస్ : గత వైసీపీ ప్రభుత్వ హయం నుండి ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న హోసింగ్ బిల్లులను మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తీగ విఫలమయ్యిందని ఎమ్మార్పీఎస్ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్ కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి మాట్లాడుతూ 2014సంవత్సరలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహలకు ఇప్పటి వరకూ బిల్లులు మంజూరు కాకపోవటం ఏంటని సంభంధిత అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన నిర్లక్ష్యం చేస్తూ ప్రజలకు మాయ మాటలు చెప్పి కాలం గడుపుతూ ప్రజలు చేసిన ఫిర్యాదులను పట్టించుకోకుండా ప్రజల సమస్యలును పరిష్కరించకుండా హౌసింగ్ లబ్ధిదారులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారని మండిపడ్డారు. బిల్లులు మంజూరు కానీ పక్షంలో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల ఉదయ్ కుమార్, సిరివాలం నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.



## వడదెబ్బపై అవగాహన

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల కేంద్రంలో కురవ వీధిలో వేసవి కాలం ప్రారంభం అయినందున డా చల్లా శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో తన సిబ్బందితో వీధి ప్రజలకు వడదెబ్బ పైన, ఓఅర్ఎస్ పైన ఓ ఆర్ టీ పైన అవగాహన కల్పించారు. వేసవి సమయంలో ఉదయం వరకు బయట తిరగాలని, మధ్యాహ్నం ఎండ సమయంలో తిరగ రాదని తిరగాల్సి వస్తే పనులకు పొలాలకు వెళ్ళేవాళ్ళు తెల్లని దుస్తులు ధరించాలని, నల్లని దుస్తులు దరించరాదని తల పై తెల్లని టోపి గాని తెల్లని టవల్ కట్టుకుని తిరగాలని నీరు ఎక్కువగా త్రగాలని ఇంట్లో దొరికే ద్రవ పదార్థాలు కూడ ప్రథమ చికిచలో బాగంగా తీసుకోవచ్చని, వేసవి సమయంలో కలుషిత నీరు త్రగరాదని కాచి చల్లార్చిన నీరు త్రాగాలని అతిసార వ్యాధి, డయేరియా (నీళ్ళ విరేచనాలు) రాకుండా జాగ్రత్త పడాలని మలవిసర్జన తరువాత భోజనానికి ముందు చేతులు సబ్బుతో బాగ కడుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, చిన్న పిల్లలను వేసవి సమయంలో బయటికి పంపరాదని సూచించారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరు యన్ ఈశ్వరయ్య, ఏఎన్ఎం భాగ్య శ్రీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నిరసన ధర్నాను విజయవంతం చేయండి..

**ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే అజెండాగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఆర్థిక, విద్యారంగ సమస్యల సాధనకై రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నాకు పిలుపు ఇచ్చింది. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో భాగంగా నేడు మార్చి 3న అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటలకు జరిగే నిరసన ధర్నా కార్యక్రమానికి అనంతపురం జిల్లాలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయక్ పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## నిరుపేదల ఆకలి తీర్చడమే అన్నదాన కార్యక్రమ లక్ష్యం



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 124 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఆర్ . ఓబులేసు,మూల వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళి అర్పించిన ధర్మతేజ, టీడీపీ నాయకులు..

**మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం**



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు కారును డీకొట్టిన ఘటనలో ముదిగల్లు గ్రామానికి చెందిన శివ, చంద్రకళ, హనుమంతరాయుడు లు మృతి చెందారు..విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వారి భౌతికకాయాలకు పూలమాల వేసి నివాళి అర్పించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ స్థానిక టీడీపీ నాయకులు..కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తెలుగుదేశం పార్టీ, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయాలని డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని సోమవారం బొమ్మనహాల్ డిప్యూటీ తహసిల్దార్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినత పత్రం అందజేశారు. పేదలకు సహాయం చేసే సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసి పేదలను ఆదుకోవాలని ఎమ్మార్పీస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహల్ ఎంఆర్పి అధ్యక్షుడు వన్నూరు స్వామి, ఎమ్మార్పీస్ నాయకులు ప్రకాష్, కందేపల్లి ఎర్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో విషాదం: డెకరేషన్స్ సప్లయర్ లాల్ బాషా మృతి, ఉత్సవ సమితి సభ్యుల ఉదారత



బత్తలపల్లి, మేజర్ న్యూస్ : స్థానిక డెకరేషన్స్ సప్లయర్ లాల్ బాషా అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడం పట్ల బత్తలపల్లి గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న బత్తలపల్లి దుర్గామాత ఉత్సవ సమితి సభ్యులు ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రతి ఏటా నిర్వహించే దుర్గాష్టమి వేడుకల్లో లాల్ బాషా లాభాపేక్ష లేకుండా, అత్యంత తక్కువ ఖర్చుతో తన వంతు విశిష్ట సేవలు అందించేవారని, ఆయన నిబద్ధతను ఈ సందర్భంగా సమితి సభ్యులు గుర్తు చేసుకున్నారు. ఆయన మృతికి చింతిస్తూ, ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ఉత్సవ సమితి సభ్యులు 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. లాల్ బాషా మరణం గ్రామానికి తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# డా. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కిమ్స్ సవీరలో 50కి పైగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు

- అభినందనందించిన జిల్లా కలెక్టర్ & డిప్యూటీ కలెక్టర్
- ఘనంగా అంతర్జాతీయ వినికిడి దినోత్సవం
- అందరికీ ఉచితంగా ఆపరేషన్లు, రెండేళ్ల స్పీచ్ థెరపీ కూడా..

**అనంతపురం, మేజర్ న్యూస్ మార్చి 2:** పుట్టుకతో పాటు ఇతర సమస్యలతో వినికిడి కోల్పోయిన చిన్నారులకు తిరిగి వినపడేలా కిమ్స్ సవీర చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ డిప్యూటీ కలెక్టర్ సి. విష్ణు చరణ్.లి అంతర్జాతీయ వినికిడి దినోత్సవాన్ని పురుస్కరించుకొని కిమ్స్ సవీర క్లాకియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేయించుకున్న చిన్నారులతో సోమవారం ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "శస్త్రచికిత్సలు చేయించుకున్న పిల్లలు ఎలా మాట్లాడగలుగుతున్నారు, సమాజంలో సగర్వంగా ఎలా నిలవగలుగుతున్నారు అనేది ఈ కార్యక్రమంతో బాగా స్పష్టమైందన్నారు. కిమ్స్ సవీర యాజమన్యాన్ని మరియు వైద్యులను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. అనంతరం కిమ్స్ సవీర కన్సల్టెంట్ ఈఎన్టీ సర్జన్ డా. ఆర్. రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ...లి "వినికిడి.. సమస్త ప్రాణికోటికి భగవంతుడు ఇచ్చిన ఓ అద్భుతమైన వరం. దాని సాయంతోనే మన చుట్టూ ఏం జరుగుతోందో కళ్లు మూసుకుని కూడా





తెలుసుకోవచ్చు. మన మనస్సు ప్రతిస్పందించాలంటే కంటితో చూడాలి లేదా చెవులతో వినాలి. కొందరికి ఈ వినికిడి సామర్థ్యం పుట్టుకతోనే ఉండదు. అలాంటివారిని అలాగే వదిలేయకుండా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయిస్తే, బ్రహ్మాండంగా వినగలగడమే కాకుండా, చక్కగా మాట్లాడే అవకాశం కూడా వస్తుంది" . ఈ శస్త్రచికిత్సలకు ఎక్కువ మొత్తంలో ఖర్చవుతుందని, అయితే కిమ్స్ సవీరలో మాత్రం డా. ఎన్టీఆర్ వైద్యసేవ, ఈహెచ్ఎస్, అడిప్ లాంటి పథకాల ద్వారా వీటిని పూర్తి ఉచితంగా చేశామని చెప్పారు. వాటితో పాటు రెండు సంవత్సరాల స్పీచ్ థెరపీ కూడా ఉచితంగా ఇస్తున్నామన్నారు. వీటివల్ల అప్పటివరకు మూగ, చెవిటివారుగా ఉన్న పిల్లలు చక్కగా మాట్లాడగలుగుతున్నట్లు వివరించారు. అనంతపురంలో ఈ తరహా ఆపరేషన్లు చేస్తున్న ఏకైక ఆస్పత్రి కిమ్స్ సవీరా మాత్రమేనని ఆయన గుర్తుచేశారు.

డా. ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ కర్త డా. గంగాధర్ మాట్లాడుతూ 2021లో ప్రారంభమైన ఈ శస్త్రచికిత్సలు ఇప్పటివరకు 50పైగా జరిగాయి. ఇందులో ఒక ఏడాది 8 నెలల వయసున్న పిల్లల నుంచి నాలుగేళ్ల 11 నెలల వయసున్నవారి వరకు అందరూ వీరిలో ఉన్నారు. వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఈ శస్త్రచికిత్స చేయించకపోతే వాళ్లకు మాట రాకపోవడంతో సమాజంలో వారిని చిన్నచూపు చూస్తారు, ఉద్యోగాలురావు, మిగిలినవారితో కలిసి తిరగలేరు. జీవితాంతం ఆ వైకల్యం ఇబ్బంది పెడుతూనే ఉంటుంది. పిల్లలకు మాటలు రానప్పుడు వెంటనే ఆస్పత్రిలో చూపించాలని, అవసరమైతే ఇలాంటి చికిత్సలు చేయించాలని ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకే ప్రపంచ వినికిడి దినోత్సవం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవీర సీఈఓ డా. పి.ఎస్. ప్రసాద్, సీఓఓ సి. సిద్దారెడ్డి, కన్సల్టెంట్ పీడియాట్రీషన్ డా. ఏ. మహేష్, రేడియాలజిస్ట్ డా. సి. దీపా, ఈఎన్టీ సర్జన్ డా. రోజా, అనెస్తీషియా మరియు క్రిటికల్ కేర్ హెచ్ ఓ డి డా. రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా నివారించండి

**–ఎంపీపీ సునీత**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి సునీత ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్నది ఎండాకాలం కాబట్టి మండలంలోని గ్రామాలలో తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తమ దృష్టికి తీసుకువస్తే మండల నిధులతో బోర్లు వేయించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. మండల విద్యాధికారులు పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి చదివించాలని సూచించారు. మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం లో మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేయాలని తెలిపారు అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి విద్యార్థులకు మజ్జిగను అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు 15 సంవత్సరాల బాలికలకు హెచ్ పి టీ వ్యాక్సిన్ వేయించి సర్వేకల్ క్యాన్సర్ ను అరికట్టే విధంగా మండల వైద్యాధికారులు కృషి చేయాలని కోరారు. ఏపీఎం, ఏపీవోలు మండలంలో అక్షరాస్యత కార్యక్రమమును విజయవంతం చేయాలని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. మండల అధికారులు వారి నివేదికలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్ రాజ్ , హౌసింగ్ డిఈ రామ్మూర్తి , డిప్యూటీ ఎంపీడీవోలు సదాశివా, సుకన్య మండల అధికారులు ఏవో శ్యాంసుందర్ రెడ్డి, ట్రాన్స్కో ఏ ఈ ప్రతాప్, ఉద్యానవన అధికారి శైలజ ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పన్నేరమ్మ దేవస్థానం మలుపు వద్ద ప్రమాదం

### భార్యాభర్తలకు తీవ్ర గాయాలు.. డబ్బులతో సెటిల్మెంట్ యత్నం విఫలం

### నిజాయితీగా వ్యవహరించిన పరిగి పోలీసులు.. కేసు నమోదు

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం ధనపురం గ్రామానికి చెందిన సాయి తన భార్యతో కలిసి శనివారం సాయంత్రం పరిగి గార్మెంట్స్ ప్రాంతంలో పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. ఈ సమయంలో పన్నేరమ్మ దేవస్థానం మలుపు వద్ద ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం అడ్డంగా రావడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనం కిందపడిపోవడంతో భార్యాభర్తలు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బెంగళూరు ఆసుపత్రికి తరలించారు మహిళకు సర్జరీ కోసం ఏడు లక్షలు అవుతుందని సమాచారం.

### సెటిల్మెంట్ ప్రయత్నం చేసిన అదే గ్రామానికి చెందిన బడా లీడర్ కలకలం

ప్రమాదం జరిగిన అదే రోజు రాత్రి ధనపురం గ్రామానికి చెందిన ఓ బడా లీడర్ డబ్బుల ద్వారా వ్యవహారాన్ని ముగించేందుకు సెటిల్మెంట్ ప్రయత్నం చేసినట్లు గ్రామంలో చర్చ జరిగింది. అయితే బాధితులు న్యాయం కోరడంతో ఆ ప్రయత్నం విఫలమైంది.

## నాయకుల పంతాలు.. ఉపాధి కోల్పోతున్న కూలీలు.. సిపిఐ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలంలోని కూటమి నాయకుల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు, విభేదాల కారణంగా వ్యవసాయ కూలీలు, పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి కలిగిన సన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి న పరిస్థితి నెలకొందని మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. వ్యవసాయ పనుల అనంతరం స్థానిక వ్యవసాయ కూలీలకు జీవనోపాధిని కల్పించడానికి ఉపాధి హామీ పథకం ఉపయోగపడేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి కూటమి నాయకుల మధ్య నెలకొన్న విభేదాలు, ఆధిపత్య ధోరణి కారణంగా మండల వ్యాప్తంగా ఉపాధి పనులు కల్పించలేని పరిస్థితి నెలకొంద న్నారు. ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ కూలీలకు పనులు కల్పించే ఫీల్డ్ అసి స్టెంట్ ల నియామకం కూటమి నాయకుల వర్గ విభేదాల కారణంగా నిలిచి పోవడం జరిగిందని తద్వారా పనులు చేపట్టే అవకాశం లేకుండా పోయిందన్నారు. గత సంవత్సరం కేవలం 60 పని దినాలు కల్పించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనులు ఏప్రిల్ మాసం నుండి చేపట్టాల్సి ఉండగా నేటికీ ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించక పోవడంతో



ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సైతం ఉపాధి పనుల పరిస్థితి అగమ్యగోచరంగా నిలిచిందన్నారు. ప్రతి సంవ త్సరం కూలీలకు 100 రోజుల పని దినాలు కల్పించడం జరుగుతోందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం 125 పని దినాలు కల్పించినట్లు ప్రకటించడం జరిగిందని తెలిపారు. అలాగే కరోసీమలో పండ్ల తోటల సాగు ద్వారా ఆదాయం పొందాలన్నా ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తులు చేసు కున్న నేటికి మంజూరు కాని పరిస్థితి నెలకొందని తద్వారా పండ్ల తోటల పెంపకం దారుల ఆశలు నెరవేరని పరిస్థితి నెలకొందన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 25 వేల మంది వ్యవసాయ కూలీలు పనులు లేక ఆర్థికంగా నష్టపోతు న్నారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు వీటిపై చర్యలు తీసుకొని ఉపాధి పనులు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మండలం లో ఉపాధి హామీ పథకం ప్రగతి లోపించడం, ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకం నిలిచిపోవడానికి గుర్తించిన జిల్లా కలెక్టర్ వీటిపై చర్యలు తీసుకోవాలని తెలిపినట్లు ఏపీవో ఆదెప్ప వివరణ ఇచ్చారు.

## రైతుల కష్టాలు తీర్చ డానికి ఈ- పాస్ పుస్తకాలు

**– ఎంపీపీ**

**ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని రైతాంగం నష్టపోకుండా ఆధునిక సాంకేతిక పరికరాలు సహాయంతో నిశ్చితంగా భూ సర్వే నిర్వహించి, రైతుల సమగ్ర సమాచారంతో రూపొందించిన ఈ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు.సోమవారం మండల పరిధిలోని బండ్లపల్లి, ఎస్ బ్రాహ్మణపల్లి లో భూముల రీ సర్వే అనంతరం సమగ్ర వివరాలు కలిగిన రైతుల పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ గత వైకాపాలన లో నిర్వహించిన భూ సర్వే కారణంగా పెద్ద ఎత్తున రైతులు నష్ట పోవడం జరిగినట్లు ఆరోపణలు రావడం జరిగిందని, ఈ సర్వే లో సైతం అక్రమాలు చోటు చేసుకున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడం జరిగిందన్నారు. గత భూ సర్వేలో జరిగిన అవకతవకలు అక్రమాలు నివారించ డానికి, రైతులకు సమగ్ర సమాచారంతో కూడిన ఈ పాస్ పుస్తకాలు అందించడానికి ప్రభుత్వం రీసర్వే నిర్వహించడం జరిగిందన్నారు, ఈ సర్వే అనంతరం రైతుల వివరాలను



గ్రామసభల ద్వారా గుర్తించి అర్హులైన వారికి పాసు పుస్తకాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాస్ పుస్తకాలలో క్యూఆర్ కోడ్ నమోదు చేయడం వలన భూముల సమగ్ర వివరాలు, సంబంధిత రైతు వివరాలు త్వరిత గతిన గుర్తించడానికి, కన్నయ్య విక్రయాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ సర్వే నిర్వహించిన గ్రామాల్లో గుర్తించిన వారికి పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతోందని, సరైన వివరాలు, యాజమాన్య హక్కు లలో ఫిర్యాదులు, ఆధార్ నమోదు లో పొరపాట్లు జరిగిన వాటిని సమగ్రంగా తనిఖీ చేసి మిగిలిన రైతులకు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్లపై ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలి

**– సోమల ప్రకాష్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రయాణికులు, ప్రజలు, వాహనాల రాకపోకల సౌకర్యార్థం మండల కేంద్రంలో నీ రెండు రైల్వేట్రాక్లపై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలంటూ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు వినతి పత్రం అందజేసినట్లు బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్ తెలిపారు. ముదిగుబ్బ పట్టణ పరిధిలోని జాతీయ రహదారి, ముదిగుబ్బ - పుట్ట పర్తి రహదారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయన్నారు. రైళ్లు వచ్చే సమయంలో స్థానిక పాత ఊరిదారిలోని రైల్వే గేటు, ముదిగుబ్బ కదిరి రహదారి లోని రైల్వే గేటు తాత్కాలికంగా మూయడం వలన వాహనాలు భారీగా నిలిచిపోతున్నాయని తద్వారా ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, ప్రజలు ప్రయాణికుల సౌకర్యార్థం ముదిగుబ్బ పుట్టపర్తి రహదారిలోని రైల్వే గేట్ వద్ద, ముదిగుబ్బ కదిరి రహదారిలోని రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ లోన్ నిర్మించాలంటూ వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత..

### ఎంపీపీ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా అవశ్యకతను గుర్తించి విద్యారంగ అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కు, విద్యార్థుల సంక్షేమానికి ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. మండల పరిధి లోని మలక వేముల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలకవేముల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, గేటు శిథిలం కావ డంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర విద్యా వైద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కుమార్తె సంస్కృతి పుట్టిన రోజు వేడుకలను పాఠశాలల్లో నిర్వహించిన సమయంలో తమ దృష్టికి ఇవ్వడం జరిగిందని, ఈ విషయాన్ని మంత్రికి వివరించడంతో ఆయన ఆదేశాల మేరకు సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో తరగతి గది, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, గేటుల మరమ్మత్తు చేయడం జరిగిందన్నారు, పూర్తి అయిన



అభివృద్ధి పనులను ఆరంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాలలోనూ, విద్యార్థులకు ఏదేని సమస్య తల ఎత్తిన తమ దృష్టికి తెచ్చిన పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, ఎంపీటీసీ మంజునాథ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చంద్రమోహన్, వీరాంజనేయులు, పతి రెడ్డి, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేయాలి...

### వైస్సార్సీపీ నాయకులు

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పశువుల సంరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి మండల విస్తీర్ణ అధికారి రామానాయిక్‌కు సోమ వారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలు విఫలమై పెట్టుబడులు కూడా తిరిగి రాక తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. బోర్లు ఆధారంగా సాగుచేసిన పంటలకు కూడా గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారు. జీవనోపాధిగా వ్యవసాయం తప్ప ఇతర మార్గాలు లేకపోవడంతో వలసలు, ఆత్మహత్యల వంటి ఆందోళనకర పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలాన్ని తీవ్ర కరువు ప్రాంతంగా ప్రకటించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తూ, పశు వులకు గడ్డి, తాగునీటి సదుపాయం లేక రైతులు వాటిని అమ్ముకునే పరిస్థితి



ఏర్పడిందన్నారు. వెంటనే మండలం లో గడ్డి కేంద్రాలు, నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దేశాయ్ సంజీవరెడ్డి, రమణారెడ్డి, భాను ప్రతాప్, హరినాథ్ రెడ్డి, నరేంద్ర, సూర్య నారాయణ, శివ, వార్డ్ మెంబర్ బాబ్జాన్, మాజీ సర్పంచ్ శంకర, నరసింహులు, చంద్ర కుమార్, అమీర్, రమణ, వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూడికతీత పనులు వేగవంతం చేయాలి

పూడికతీతలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
నగర శివార్లలో చెత్త దిబ్బలు తొలగింపుకు
ప్రతి సర్కిల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలి
స్మశానవాటికల్లో ముళ్లపొదలు చెత్త దిబ్బలు తొలగించాలి
మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్..** అనంతపురం నగరంలోని మరువ వంకలో జరుగుతున్న పూడికతీత పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులకు, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు ఆదేశించారు. సోమవారం నగర శివారులోని బళ్లారి బైపాస్, కళ్యాణ్ దుర్గం బైపాస్, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు కింద, కలెక్టరేట్ నుండి మున్సిపల్ లిమిట్స్ ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ వరకు మరియు జేఎన్టీయూ రోడ్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ జస్వంత్ రావు పర్యటించారు. మొదటగా మరువవంకలో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. వేసవికాలంలో సాధ్యమైనంత త్వరగా పూడికను






తొలగించాలని దీంతోపాటుగా పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని కమిషనర్ పేర్కొన్నారు. పనులు జరిగే సమయంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తప్పక అందుబాటులో ఉండాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకు పోవడాన్ని చూసి, సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుద్ధ్య కార్యదర్శులపై అసహనం వ్యక్తం చేశారు. శివారు ప్రాంతాల్లో చెత్తను దిబ్బలు దిబ్బలుగా వేస్తున్నారని, దీని ద్వారా నగర ప్రవేశ మార్గంలో అపరిశుభ్రంగా కనిపిస్తోందన్నారు. చెత్తను వ్యర్థాలను, ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా సంబంధిత బిల్డింగ్ నిర్మాణదారులు, చికెన్ వ్యాపారులకు, స్పష్టమైన హెచ్చరికలు చేయాలన్నారు. నగరంలోని ఒకటి రెండు ఆరు తదితర సర్కిలలో చెత్త దిబ్బలు తరలించడాని ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రధానంగా నడిమి వంక, మరువ వంక, పెద్ద కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నగర ప్రజలు, వ్యాపారులు చెత్తను వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకూడదు అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ తో నగర సుందరీకరణకు పాటుపడాలన్నారు. ముఖ్యంగా స్మశాన వాటిక ల్లో చెత్త దిబ్బలు,ముళ్ళ పొదలను తొలగించేలా చేస్తున్న చూడాలని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్, పారిశుధ్య కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం నగరంలోని ప్రధాన రోడ్లను పరిశీలించారు. సకాలంలో చెత్తను కంపోస్ట్ యార్డుకు తరలించేలా చూడాలన్నారు. కమిషనర్ వెంట ఎమ్ హెచ్ ఓ బి ఎల్ నరసింహ సంబంధించిన శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ సిబ్బందికి అండగా

# కూటమి ప్రభుత్వం

### ..ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** అంగన్వాడీ సిబ్బంది ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీల సంక్షేమానికి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలను పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిది, నారా చంద్రబాబు కే దక్కుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందని, 2025 రాష్ట్ర బడ్జెట్‌లో గ్రాట్యుటీ చెల్లింపుల కోసం రూ.20 కోట్లు కేటాయించడంతో పాటు అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లకు టీవీలు, ఆర్‌ఓ సదుపాయాలు, టాయిలెట్లు ఏర్పాటు చేయడంతో పాటు, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజుల సెలవులు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళా తీసే పరిస్థితికి తీసుకెళ్లిందని, వారు చేసిన అప్పుల కారణంగా రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు మరిన్ని అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి నేడు నెలకొన్నదని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, మహిళా శక్తీకరణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా గుండగల నరేష్



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా ధర్మవరానికి చెందిన గుండగల నరేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బిల్లు కుల్లాయప్ప, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి నుండి ఆదేశాలందాయి. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రి సత్య కుమార్ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి హిందూ టైగర్ హరీష్ బాబు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కుల్లాయప్పలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేవైఎం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా నరేష్ కుమార్ పేర్కొన్నారు.

## కాలేజ్ గ్రౌండ్ ప్రహరీ గోడ

# మరమ్మతుపై పరిశీలన

### – కమిషనర్‌తో కలిసి హరీష్ బాబు పర్యవేక్షణ



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రజలకు ఉపయోగకరంగా నిలుస్తున్న ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్ పరిసరాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యక్ష చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తో కలిసి గ్రౌండ్ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలనలో భాగంగా గ్రౌండ్ ప్రహరీ గోడ పలు చోట్ల దెబ్బతిన్నట్లు గుర్తించి, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. అలాగే గ్రౌండ్ పరిసరాల్లో చెత్త చెదారం పేరుకుపోకుండా మున్సిపల్ సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా గ్రౌండ్ నుండి పిఆర్టి సర్కిల్ వైపు వెళ్లే ప్రాంతంలో సరైన ప్రవేశ ద్వారం లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అక్కడ ప్రహరీ గోడకు నూతన గేటు ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరారు. ఇక్కడ క్రికెట్, హాకీ, బాస్కెట్‌బాల్ వంటి పలు క్రీడలు నిర్వహించబడుతున్నాయి. అదేవిధంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో వాకింగ్‌కు ఈ ప్రదేశాన్ని వినియోగిస్తున్నారు. అందువల్ల ఈ ప్రాంగణాన్ని సురక్షితంగా, పరిశుభ్రంగా, ప్రజలకు మరింత అనుకూలంగా తీర్చిదిద్దడం అత్యవసరమని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది డీ. ఈ, వీరేశ్, ఏ.ఈ లు హాకీ టోర్నమెంట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ..

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల మెలవాయి గ్రామ ప్రజలు కొద్దిరోజులుగా త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆంధ్రప్రదేశ్, కుంచిటిగ,వక్కలిగ, కార్పొరేషన్ చైర్మన్,లక్ష్మీనారాయణకు తెలియజేశారు. ఈ విషయాన్ని ఆయన మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ల దృష్టికి తీసుకెళ్లాడు. ఈ విషయంపై వారు వెంటనే స్పందించి నూతన బోరు వేయించి నూతన పంప్ సెట్ ను అమర్చేందుకు చర్యలు తీసుకొని గ్రామంలోని త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా.. గ్రామస్తులు మాట్లాడుతూ.. కొద్దిరోజులుగా గ్రామంలో త్రాగునీటి లేక చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నామని నీటి కోసం చాలా దూరం



వెళ్లి తెచ్చుకునే వాళ్ళమని మేము ఎదుర్కొంటున్న మా సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, లక్ష్మీనారాయణ తో పాటు మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, సర్పంచ్ రంగనాథ్, బిజెపి నాయకులు రాందాస్ రావు, స్థానిక తెదేపా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈ హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలి

**హోలీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు**
**గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగువారంతా సురక్షితంగా స్వస్థలానికి చేరుకోవాలి**
**హోలీ పండుగ నేపథ్యంలో ప్రపంచ శాంతి నెలకొనాలని దగ్గుపాటి ఆకాంక్ష**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** ఈ హోలీ అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలతో ప్రజలందరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దేశ వ్యాప్తంగా అందరూ జరుపుకునే హోలీ పండుగ అందరి జీవితాల్ని మరింత ఉన్నతంగా మార్చే పండుగ కావాలని కోరుకున్నారు. ఫాల్గుణ మాస పౌర్ణమి రోజు అందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. వసంత కాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హోలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఆనందంగా స్నేహభావంతో పండుగ చేసుకోవాలన్నారు. మరోవైపు ఇరాన్-అమెరికా మధ్య కమ్ముకున్న యుద్ధం మేఘాల వలన చాలా మంది నష్టపోతున్నారని... ఈ ప్రభావం అన్ని దేశాలపై పడకూడదన్నారు. స్నేహానికి ప్రతీకగా జరుపుకునే హోలీ పండుగ నేపథ్యంలో కమ్ముకున్న యుద్ధ మేఘాలు వీడిపోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పలు దేశాల్లో చిక్కుకున్న తెలుగువారంతా సురక్షితంగా స్వస్థలాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరుకున్నారు.



## మద్దన కుంటలో ఖాళీ బిందెల నిరసన..
# తారస్థాయికి త్రాగునీటి సమస్య

**అమరాపురం మేజర్ న్యూస్ మార్చి 02:** మండల పరిధిలోని మద్దనకుంట గ్రామం నందు గత 15 రోజుల నుండి త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. మా పంచాయతీ నాయకులు కానీ మండలం నాయకులు గాని త్రాగునీటి సమస్యపై చొరువు తీసుకోవాలని కోరుతూ అనంతరం స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి లు స్పందించి మా గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. సొంతంగా ఆటోలు బొలెరోలు ట్రాక్టర్లు ఉన్న వారంతా బోర్ నుండి నీళ్లను తెచ్చుకొని వాడుకుంటున్నారు. కానీ ఏ సహాయం లేని వారు, కుంటివాళ్లు, గుడ్డివాళ్లు, వయరుద్దుల వారు ఎక్కడికి పోవాలని నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని కనీసం ట్యాంకర్లు పెట్టైనా నీటి సరఫరా చేయించాలని వారు వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో కెంచమ్మ, రత్నమ్మ, లింగమ్మ, యశోదమ్మ, కాంతమ్మ, మంజమ్మ, మమత, దొడ్డక్క, శాంతమ్మ, శంకరమ్మ, సిద్ధలింగమ్మ, యంజరప్ప, నాగరాజు, శివన్న, రామప్ప, నాగప్ప తదితరులు ఉన్నారు.

# ఉద్యోగులను వేధిస్తున్న ఐసిడిఎస్ పిడి పై చర్యలు చేపట్టాలి

- సాక్ష్యం నిధుల అక్రమాలపై విచారణ చేపట్టాలి
- పీజీఆర్ఎస్ లో ఎస్సీ జన సంఘం ఫిర్యాదు

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న పరిపాలనా లోపాలు మరియు అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని ఎస్సీ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ వ్యవహార శైలి పై వార్తా పత్రికలు మరియు సోషల్ మీడియా ప్రముఖ యూట్యూబ్ ఛానల్ లో పలు ఆరోపణలు వెలువడుతున్నాయని ఆయన తెలిపారు. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిపై కక్షపూరిత ధోరణితో కొందరిని సేవ నుండి తొలగించడం, మరికొందరిని అనవసరంగా బదిలీ చేయించడం జరుగుతోందన్నారు. అవినీతి చర్యలకు సహకరించని ఉద్యోగులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల ఒక టెండర్ వ్యవహారంలో పత్రిక ప్రకటన లేకుండానే ఒక సంస్థకు టెండర్ కేటాయించబడినట్లు, ఇందుకు జిల్లా ఉన్నతాధికారుల అనుమతి పొందినట్లు పేర్కొన్న వీడియో వెలుగులోకి రావడం పలు




అనుమానాలు దారితీస్తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేయాల్సిన సాక్ష్యం వస్తువులు నేరుగా చేరకపోయినా రవాణా ఖర్చులు అంగన్వాడీల ద్వారా వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. అనేక అంగన్వాడీ సిబ్బంది స్వయంగా తమ ఖర్చులతో సీడీపీఓ కార్యాలయం నుండి సరుకులు కోసం రూ.800 నుండి రూ.1200 వరకు రవాణా ఖర్చు చేసినట్లు చెప్పారు. ఈ మొత్తాన్ని సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా వారికి తిరిగి చెల్లింపుచేయాలని కోరారు. సరఫరా చేసిన వస్తువులన్నీ నాసిరకం ఉన్నట్లు, తేలిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పరిపాలన వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సాకే కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. ఈ విషయమై ప్రత్యేక వినతిపత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ కి మరియు డిఆర్ఓకి కూడా ఎస్సీ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప ఫిర్యాదు చేశారు.

# జిల్లా కోర్టులో చలివేంద్రం ప్రారంభం..

## కక్షిదారులకు 50 లీటర్ల మజ్జిగ, నీటి సరఫరా



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం బార్ అసోసియేషన్, న్యాయవాదుల సహకారంతో సోమవారం స్థానిక కోర్టు ఆవరణలో జిల్లా న్యాయమూర్తి ఇ. భీమారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుప్రసాద్, చలివేంద్రం ప్రారంభించారు. మొదటిరోజు 50 లీటర్ల మజ్జిగ కక్షిదారులకు, న్యాయవాదులకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఎండాకాలంలో సహజ సిద్ధ మట్టి కుండలలో కూల్ కాబడిన నీటిని వినియోగించి ఎండ తాకిడి నుంచి ప్రజలు రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సి.హనుమన్న, ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణప్ప, బీసీ నాయకులు సాకే నరేష్, అజీజ్, ప్రజాసేన హక్కుల పోరాట సమితి మాధవ్, నీలంఆంజనేయులు, ఇతర న్యాయవాదులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఒలింపియాడ్ పోటీల్లో రాఘవేంద్ర స్కూల్ విద్యార్థుల ఘనత!



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని రాఘవేంద్ర పాఠశాల విద్యార్థులు అనంతపురంలో జరిగిన జోనల్ స్థాయి ఒలింపియాడ్ మరియు స్పెల్ బీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. గెలుపొందిన ఆణిముత్యాలు:వి. ధరిణి సాయి (4వ తరగతి): బంగారు పతకం, కె. అనురుధ్ (2వ తరగతి): వెండి పతకం, కె. నవతేజ (6వ తరగతి): కాంస్య పతకం, ఈ సందర్భంగామండల విద్యాధికారి ప్రసన్నకుమార్ నాయుడు విద్యార్థులను స్వయంగా అభినందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టీచర్ల సీనియారిటీ జాబితా విడుదల

## అభ్యంతరాలు ఉంటే తెలపండి డిఇఓ ప్రసాద్ బాబు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్ల క్రింద పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల, పాఠశాల సహాయకులు, ప్రధానోపాధ్యాయులు సాధారణ సీనియారిటీ జాబితాను బ్లాగ్ స్పాట్ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు డిఇఒ ఎం. ప్రసాద్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియారిటీ జాబితాపై ఎవరైనా అభ్యంతరాలు తెలిపేటట్లు ఉంటే 9 లోపు మాత్రమే కార్యాలయంలో సమర్పించాలి, ఉపాధ్యాయుడి పూర్తి పేరు, హోదా, సంబంధిత వివరాలు, సీనియారిటీ జాబితాలో తప్పిదం ఎక్కడ ఉందో స్పష్టంగా పేర్కొనాలి. ఆధారాలు లేదా సంబంధిత సాక్ష్యాలు జత చేయాలి. గడువు తర్వాత అందిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోనబడవు. ఫిర్యాదుల పరిష్కార కమిటీ అభ్యంతరాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకొని సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

# ధర్మవరం రూరల్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ధర్మవరం రూరల్ మార్చి 2 మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ ఏడి లక్ష్మీనరసింహారెడ్డి ఆదేశాల మేరకు కొత్తపేటలో గల 132/కె.వి విద్యుత్ సబ్స్టేషన్ మరమ్మత్తులో ఉన్నందున, ఈనెల మూడవ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత ఉంటుందని రూరల్ ఏఈ జానకి రామయ్య తెలిపారు. వారు మాట్లాడుతూ రూరల్ పరిధిలో చిగిచెర్ల, పోతుకుంట, పోతుల నాగేపల్లి, గొట్లూరు, ఓబుల నాయన పల్లి, రావులచెరువు, నేలకోట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో కరెంటు ఉండదన్నారు..అదేవిధంగా మార్కెట్ యార్డులో కూడా విద్యుత్ సరఫరా ఉండదని వారు స్పష్టం చేశారు. కావున రూరల్ ప్రజలు గమనించి సహకరించాలని వారు కోరారు.

## కుల మతాలకు అతీతం

# ఇఫ్తార్ విందు..

### వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

### నగరంలోని చాందిని మసీదులో కార్పొరేటర్ ఇసాక్ నేతృత్వంలో ఇఫ్తార్ విందు



**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 24:** నగరంలోని చాందిని మసీదులో కార్పొరేటర్ ఇసాక్ నేతృత్వంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాందిని మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో భాగంగా మసీదు కమిటీ సభ్యులు ముస్లింలతో కలిసి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితోపాటు కలిసి ఇఫ్తార్ చేసిన అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలలో వారు పాల్గొన్నారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం అత్యంత ప్రత్యేకత మైనదని తెలిపారు. ఈ మాసంలో చేసే పుణ్యఫలం 72 అధికంగా అందుతుందని ఈ మాసంలో ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన నగర కార్పొరేటర్ ఇసాక్ ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని చేపట్టడం గర్వకారణమని కొనియాడారు. సేవా కార్యక్రమాలలో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరిన్ని కార్యక్రమాలను యువత నేతృత్వంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ఉపవాస దీక్షలు ముగించిన వారికి ప్రత్యేకంగా భోజనం వడ్డించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు ప్రత్యేకంగా రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్ల బేగ్, రహంతుల్లా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు శంషుద్దీన్, మొహమ్మద్ ఆసిఫ్, గుల్జర్పేట ఖాజా,, కట్టుబడి తానిషా, మహబూబ్ బాషా, ఖాదర్ భాషా, ఏ వన్ రఫీ, షేక్ జావీద్, కిషోర్, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.









## ప్రజా హక్కుల పరిరక్షణకై మాజీ సీఎంను

# ఆశ్రయించిన వైకాపా బృందం

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** బెంగళూరులో మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డిని పట్టణానికి కి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాజులపల్లి సుధాకర్, బిక్కి హరి, నీరుగంటి సురేష్, రంగా తదితరులు జగన్ తో సమావేశమై, పార్టీ బలోపేతం భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. నాయకులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన జగన్ క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య ఉండి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు.

కరువు నేల పైన కాలు పెట్టిన మహానుభావుడు ఇన్సెంట్ ఫెర్రర్ అంటూ నినాదాలు చేసిన వెనుతిరగక బెలుగుప్ప మండలం గొంచి తండా నుంచి ఆర్ డి టి సంస్థను స్థాపించిన మహానుభావుడు, ఆర్డిటీకి కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ చేయకుండా నిధులు నిలపడం చాలా దారుణం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి సమస్యలను విన్నపించగా సానుకూలంగా స్పందించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్పందించి ఆర్డిటి ఆర్డిటి తరఫున మన పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందంటూ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందంటూ చెప్పడం జరిగింది.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు కూడా జగన్ మార్గదర్శకత్వంలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

## డి ఇ ఒ కార్యాలయం ఐ టి సెల్ కు ఏసి వితరణ..

### ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఐ టి సెల్ కు అడిగిన వెంటనే దాత ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి తన ఉదార స్వభావాన్ని ప్రదర్శించి 35 వేల రూపాయలు విలువ చేసే ఎయిర్ కండీషనర్ ను వితరణగా అందించారు.ఈ సందర్భంగా డి ఇ ఒ ఎం ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి సంఘానికి సేవ చేస్తూ తన విద్యుక్త ధర్మమైన ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ నిత్యము ఏదో ఒక కార్యక్రమము లో సమాజ సేవ చేస్తూ మా కార్యాలయము లోని ఐ టి సెల్ కు ఎ సి వితరణ చేయడం మంచి పరిణామం అని, రమణా రెడ్డి మరిన్ని సమాజ సేవలు చేసి మంచి ఆదరణ పొందాలని తెలిపారు. అలాగే ఎ డి మునీర్ మాట్లాడుతూ.. రమణా రెడ్డి నిరంతరము సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టి సంఘము లో మరింత రాణించాలని ఆయన చేసే మంచి కార్యక్రమాలను అభినందిస్తున్నామని తెలిపారు. ఐ టి సెల్ ఎ ఎస్ ఒ, టి. శ్రీనివాసులు, ఎ పి ఒ మంజునాథ్, ఐ టి సెల్ సిబ్బంది చంద్రశేఖర్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి అడిగిన వెంటనే మా విభాగానికి ఎ సి వితరణ చేసినందుకు ఆయనకు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## సొంత నిధులతో చెత్త సేకరణ ఆటోను అందజేసిన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# చిలకం మధుసూధన్ రెడ్డి




**ధర్మవరం రూరల్ మార్చి 2 మేజర్ న్యూస్:** "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" స్ఫూర్తితో, "స్వచ్ఛ రేగాటిపల్లి" లక్ష్య సాధన కోసం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూధన్ రెడ్డి అభినందనీయమైన ముందడుగు వేశారు. రేగాటిపల్లి పంచాయతీలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు ఆయన తన సొంత నిధులతో సమకూర్చిన ప్రత్యేక చెత్త సేకరణ ఆటోను ఈరోజు పంచాయతీ అధికారులకు అందజేశారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడంలో ప్రస్తుతం వాడుతున్న ట్రైసైకిళ్ల వల్ల పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రామస్తులు చిలకం మధుసూధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల సమయం వృథా అవ్వడమే కాకుండా, సేకరణ ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన, పారిశుధ్య కార్మికుల కష్టాలను తీరుస్తూ, చెత్త సేకరణను వేగవంతం చేసేందుకు ఒక ఆటోను ఏర్పాటు చేస్తానని అప్పట్లో హామీ ఇచ్చారు. రేగాటిపల్లి పంచాయతీ సెక్రెటరీ శివ భాస్కర్ కి మరియు సచివాలయ సిబ్బందికి ఈ ఆటోను చిలకం మధుసూధన్ రెడ్డి గారు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "రేగాటిపల్లి గ్రామం పరిశుభ్రంగా ఉండాలన్నదే నా ప్రధాన ఆకాంక్ష. ఈ ఆటో ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి చెత్తను సులభంగా సేకరించే వీలు కలుగుతుంది. ప్రజల ఆరోగ్యం, గ్రామ స్వచ్ఛత విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివ భాస్కర్, సచివాలయ సిబ్బంది, జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి పక్కా గృహాలు మంజూరు చేస్తాం: హౌసింగ్ ఏఈ శశికళ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో అర్హులైన వారందరికి పక్కా గృహాలు మంజూరు చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్దంగా వుందని నూతన హౌసింగ్ ఏఈ శశికళ తెలియజేశారు.మండల నూతన హౌసింగ్ ఏఈ గా జి.శశికళను నియమిస్తూ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఇక్కడ పని చేస్తున్న ఏఈ శ్రీనివాసులు కూడేరు మండలంనకు బదిలీపై వెళ్ళడం జరిగింది.నార్పల మండలం బండ్లపల్లి పప్పూరు ఇంజనీరింట్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జి.శశికళను డిప్యూటేషన్ పై శింగనమల మండల హౌసింగ్ రెగ్యులర్ ఏఈ గా ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా సూర్య మేజర్ న్యూస్ తో ఏఈ శశికళ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలను లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లబ్దిదారులు పక్కాగృహాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలియజేశారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం పక్కాగృహం మంజూరు చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.లబ్ధిదారులకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే శింగనమలలోని హౌసింగ్ కార్యాలయం అధికారులను సంప్రదించవచ్చునని తెలియజేశారు.

## కోర్టు ఉత్తర్వులు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు




**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** కదిరి మండలంలో భూ కబ్జాదారులు ఆగడాలు మితిమీరిపోతున్నాయని, పేద కార్మికుల ఇంటి స్థలాల విషయంలో కోర్టు ఇచ్చిన స్టేను... ఉత్తర్వును బేఖాతరు తరచూ కద్దాదారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నిందితులను అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని సోమవారం జిల్లా ఎస్పీ కి బాధితులు ఫిర్యాదు చేశారు. కదిరికి చెందిన ఆరు మంది వ్యక్తులు కలిసి కార్మికుల ఇంటి స్థలాలను అక్రమంగా ఆక్రమించుకున్నారని ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. కదిరి పోలీస్ స్టేషన్లో తామ గతంలో చాలా సార్లు ఫిర్యాదులు చేశామని, పోలీసులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను గౌరవించకుండా కబ్జాదారులు వ్యవహరిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు పేర్కొన్నారు.

## ఘనంగా వార్షిక

# అథ్లెటిక్ మీట్

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన్ రావు ఓఎస్డి ఆచార్య ఎన్.దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య






**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థులకు 2025-26కు గాను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, పిజికల్ డైరెక్టర్ జోజి రెడ్డి ఆధ్వర్యంలో వార్షిక అథ్లెటిక్ మీట్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెఎన్టియుఏ ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన్ రావు ఓఎస్డి ఆచార్య ఎన్.దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య పాల్గొని, యుజి, పిజి విద్యార్థులు, ఎంబిఏ, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల క్యాప్టెన్ మార్చి ఫాస్ట్ చేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని అన్ని విభాగాల యుజి, పిజి విద్యార్థులు, ఎంబిఎ విద్యార్థులకు బోధన, బోధ నేతర సిబ్బందికి వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సమావేశంలో జెఎన్టియుఏ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి ఆచార్య టి. నారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పి.ఆచార్య పి.చెన్న రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య. బి. దిలీప్ కుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి. జోజీ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలు ఆడటం వలన విద్యార్థుల్లో మానసిక ఎదుగుదల చురకుగా ఉంటుందని, సోషియల్ స్కిల్స్, కమ్యునికేషన్స్ స్కిల్స్ ను అభివృద్ధి చేసుకుంటారని, టీం వర్క్ మెలుకువలు తెలుస్తాయని, మెదడు చురుగ్గా పనిచేస్తుదని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అందరు వివిధ క్రీడలలో పాల్గొని యూనివర్సిటీకి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. అనంతరం రన్నింగ్, షాట్ పుట్, లాంగ్ జంప్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి స్పోర్ట్స్ డే రోజున బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య బి. దిలీప్ కుమార్, అన్ని విభాగాల హెచ్ఒడిలు, బోధన, బోధనేతర సిబ్బంది. అన్ని బ్రాంచులకు సంబంధించిన విద్యార్థులు, యన్.సి.సి.క్యాడెట్, యన్.యన్.యస్. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.




## ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో ఐదు రోజుల

# శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజీలో కెరీర్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో, ఎన్ఐఐటి ఫౌండేషన్, ఇన్ఫోసిస్ సంస్థల సహకారంతో విద్యార్థుల కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాలను అభివృద్ధి చేయుటకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది అని కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. సరిత తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం తొలి రోజు ఎన్ఐఐటి ఫౌండేషన్ తరపున నిపుణులు మహాలక్ష్మి హాజరై విద్యార్థులకు ప్రాయోగిక విధానంలో శిక్షణ అందించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యాలు అలవర్చడం, ఇంటర్వ్యూలలో మెరుగైన ప్రదర్శన సాధించేందుకు అవసరమైన అంశాలపై మార్గనిర్దేశనం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సీడీసీ కన్వీనర్ డా. కె.పి. వెంకటేశ్వరరావు, సభ్యులు డా. ఎం. బాబా ఫక్రుద్దీన్, డా. ఆర్. శాంతి, డా. కె. శారద, డా. ఆర్. మాధవి, ఎస్. శివ ప్రసాద్ రెడ్డి, ఎం. సురేంద్ర, అధ్యాపకులు ఎం. జైనుబేగం, బి. యోగేశ్వర్ తదితరులు, నమోదు చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కళాశాల ప్రెసిడెంట్ పి.వి. రమణారెడ్డి, సెక్రటరీ కె. నిర్మలమ్మ, కరెస్పాండెంట్ పి.ఎల్.ఎన్. రెడ్డి లకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అక్కదేవతల మాన్యం పరిహారం నిధులు దేవాలయ అభివృద్ధికి వాడాలి..



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి..** అక్క దేవతల మాన్యానికి వచ్చిన హంద్రీనీవా కాలువ నిధులను ఆలయ అభివృద్ధికి వాడాలని కనగానపల్లి మండలం, గుంతపల్లి కి చెందిన జి.చెన్నారెడ్డి కోరారు. అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో అక్కదేవతల ఆలయానికి సంబంధించిన 12 ఎకరాల భూమి హంద్రీనీవా కాలువకు వెళ్ళిందన్నారు. ఈ నేపథ్యంలో దేవుని మాన్యానికి సంబంధించి 20 లక్షలను అధికారులు విడుదల చేశారన్నారు. అయితే దీనిని ఆలయ పూజారి దోచుకోవాలని చూస్తుంటే, తాను ఫిర్యాదు చేశానన్నారు. దీంతో ఆలయ పూజారి అక్రమంగా తనపై 12 కేసులు సత్యసాయి జిల్లాలో నమోదు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కళ్ళు లేకున్నా దేవుని మాన్యం ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే తప్పుడు కేసులు పెట్టారని జి. చెన్నారెడ్డి వాపోయారు. ఇప్పటికైనా తమ గ్రామంలోని అక్కదేవతల ఆలయానికి ఈవోను నియమించి 20 లక్షల నిధులను ఆలయ అభివృద్ధికి వాడాలని ఆయన కోరారు. తనపై పెట్టిన తప్పుడు కేసులను తీసివేయాలని జి. చెన్నారెడ్డి విన్నవించారు.



### జనసేన ఉపాధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో

# హెల్మెట్లు పంపిణీ..

### ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిఎస్పి విజయ్ కుమార్, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ పాత్ర గణనీయమైనదని డి.ఎస్.పి విజయ్ కుమార్, జనసేన పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఒడిసి మండలం జనసేన ఉపాధ్యక్షులు కొండ బోయిన సతీష్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్పి విజయ్ కుమార్, డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో జన సైనికులు పాల్గొనడం శుభపరిణామం అన్నారు. అంతకుముందు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నల్లమాడ సిఐ శ్రీనివాస్, ఓ డి సి ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఎలో వార్షిక క్రీడా, కళాశాల

# వేడుకలు

### వార్షికోత్సవ సందేశం పంపిన ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ యొక్క వార్షిక క్రీడా, కళాశాల దినోత్సవం వేడుకలను సోమవారము సంస్థ సంచాలకులు, సీనియర్ ఆచార్యులు జి.వి.సుబ్బారెడ్డి అధ్యక్షతన, ఆచార్య డాక్టర్ ఏ. స్వరూపరాణి, ప్రిన్సిపల్ డాక్టర్ సి.గోపీనాథ్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జేఎన్టియుఏ ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన్ రావు విద్యార్థులకు వార్షికోత్సవ సందేశాన్ని పంపుతూ.. సంస్థ మరింత ప్రగతిని సాధించడానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. విద్యార్థులందరూ తమకు అవసరమైన అన్ని నైపుణ్యాలను మొదటి సంవత్సరం నుండే అలవర్చుకుని తమ బంగారు జీవితానికి పునాదులు వేసుకోవాలని తన సందేశంలో ఆకాంక్షించారు. సంస్థ సంచాలకులు ఆచార్య జి.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గదిలో బోధించే అంశాల అధ్యయనమే కాకుండా వివిధ రకాల కోర్సులను ఆన్లైన్ ద్వారా నేర్చుకుంటూ తమ ఉద్యోగ జీవితాలకు బలమైన పునాదులు నిర్మించుకోవాలన్నారు. గౌరవ అతిథులు ఆచార్య జి.వి.సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ గోపినాథ్, జ ఎన్టియుఏని నిర్వహించిన 2025వ సంవత్సరంలో నిర్వహించిన వార్షిక, సెమిస్టర్ పరీక్షలలో ప్రతిభావంతులుగా నిలిచిన విద్యార్థులకు, జాతీయస్థాయి జి పాట్ ప్రవేశ పరీక్షలో ఉన్నతమైన ర్యాంకులు సాధించిన గత సంవత్సరపు విద్యార్థులకు ప్రోత్సాహక పత్రాలను, వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులు తమ నృత్య, వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలతో ఆహుతులను అలరించారు. కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలలో డిప్యూటీ రిజిస్ట్రార్ బి. దుర్గ ప్రసాద్, సూపరింటెండెంట్ ఎండి నాగభూషణం, బోధనా సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ ఎం.మహేష్ వందన సమర్పణతో ఈ కళాశాల దినోత్సవ వేడుకలు ముగించారు.






## గుత్తి డివైఈఓగా లక్ష్మణ్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** గుత్తి డివిజన్ డిప్యూటీ డిఇఓ (ఎఫ్ఎసి)గా కనేకల్ ఎంఈఓ -1 లక్ష్మణ్ కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన రెండు, మూడు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.